# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 277 పేజీలు - 6 బుధవారం 28 ఆగస్టు 2024



## విలేకరులు కావలెను

తొలి అక్షరం తెలుగు దిన పత్రిక

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్టాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు పాధ్రాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.




## ఎమ్మెల్సీ కవితకు బెయిల్ మంజూరు

**- 5 నెలల ఉత్కంఠకు తెర..**

**తొలి అక్షరం/హైదరాబాద్/ఢిల్లీ,ఆగస్టు 27 :** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్‌పై నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. కవితకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టయి.. మార్చి 16నుంచి తిహార్ జైలులో ఉన్న కవిత బెయిల్‌పై మంగళవారం సర్వోన్నత న్యాయస్థానంలో సుదీర్ఘ విచారణ జరిగింది. కవిత బెయిల్ పిటిషన్‌పై విచారణను జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ విశ్వనాథన్ ధర్మాసనం నిర్వహించింది. ఢిల్లీ లిక్కర్ కేసు విజయ్ నాయర్ బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా పడటంతో కవిత బెయిల్ పిటిషన్ కేసు ఏమవుతుందోనన్న ఆందోళన బీఆర్ఎస్ శ్రేణుల్లో నెలకొంది. ఎట్టకేలకు బెయిల్ రావడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. కవిత 5 నెలలు జైలులో ఉన్నారు.



- హెల్త్, రేషన్ కార్డుల కోసం వివరాల సేకరణ
- ప్రజల హెల్త్ ప్రొఫైల్ తయారీకి నిర్ణయం
- గోషామహల్‌లో కొత్తగా ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణం
- సీజనల్ వ్యాధుల నిర్మూలనకు చర్యలు తీసుకోవాలి
- అధికారులను ఆదేశించిన సిఎం రేవంత్ రెడ్డి

# సెప్టెంబర్ 17 నుంచి ప్రజా పాలన సభలు

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 27 :** సెప్టెంబర్ 17 నుంచి పది రోజుల పాటు రాష్ట్రమంతటా ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నిర్ణయించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు, హెల్త్ కార్డులు జారీ చేసేందుకు ఈసారి ప్రజాపాలన కార్యక్రమం చేపడుతామని చెప్పారు. ఇకపై రేషన్ కార్డులు, హెల్త్ కార్డులకు లింక్ ఉండదని, వేర్వేరుగా కార్డులు జారీ చేస్తామని చెప్పారు. ప్రజా పాలనలో ప్రతి కుటుంబం నుంచి అందుకు అవసరమైన వివరాలను సేకరిస్తామన్నారు. రాష్ట్రమంతటా అన్ని గ్రామాలు, వార్డుల్లో ప్రజా పాలన కార్యక్రమానికి నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు.సచివాలయంలో ముఖ్యమంత్రి , మంత్రి దామోదర రాజనర్సింహతో కలిసి నేడు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, వైద్యారోగ్య శాఖ

వివరాలు 2లో

## యాదాద్రీశుడి సేవలో గవర్నర్ జిష్ణుదేవ్

**ఘనంగా స్వాగతించిన ఆలయ అధికారులు**



**తొలి అక్షరం/యాదగిరిగుట్ట,ఆగస్టు 27:** రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం యాదాద్రి ఆలయానికి చేరుకున్న గవర్నర్‌కు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం దర్శన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ నారసింహుడికి ప్రత్యేక పూజలు చేశారు. తర్వాత గవర్నర్‌కు ఆలయ అర్చకులు వేదాశీర్వ చనం అందించగా, అధికారులు స్వామివారి శేష వస్త్రాలు, తీర్థ ప్రసాదాలను అందచేశారు. గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ మంగళ, బుధ, గురువారాల్లో పలు జిల్లాల్లో పర్యటించనున్నారు. రోడ్డు మార్గాన యాదగిరిగుట్టకు చేరుకున్న ఆయన లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్నారు. అక్కడి నుంచి బయలుదేరి ఉదయం 11.30 గంటలకు ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహానికి చేరుకుంటారు. మధ్యాహ్నం ఒంటిగంటకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో

వివరాలు 2లో

## రాజముద్రనే మార్చేస్తారా...?

**ఇది అధికారికమా..అనధికారికమా**

**వరంగల్ ఫ్లెక్సీపై కెటిఆర్ ఆగ్రహం**



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 27:** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు తెలంగాణ రాజముద్రను మార్చడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్ అయ్యారు. ఇది అధికారిక నిర్ణయమా లేక అనధికార నిర్లక్ష్యమా అని మండిపడ్డారు. అసలు ఏం జరుగుతుందో కనీసం మీకైనా తెలుసా అంటూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని ప్రశ్నించారు. తెలంగాణ అస్తిత్వ చిహ్నాలైన కాకతీయ తోరణం, చార్మినార్‌లతో ఈ వెకిలి పనులు ఏంటంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. కాకతీయ కళాతోరణం, చార్మినార్ లేని రాజముద్రతో గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయం ఎదుట అధికారులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ ఇది.. ఈ కొత్త చిహ్నం ఎవరు, ఎప్పుడు ఆమోదించారంటూ నిలదీశారు. ఒకవేళ ఆమోదించకపోతే అధికారులు ఎందుకు దీన్ని వాడారన్నారు. దీనికి కారకులెవరో కనుక్కుని వారిపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ూజముద్రను అధికారులు ఇష్టారీతిగా వినియోగిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని తక్కువ చేసేలా రాజముద్రలో మార్పులు చేసే ప్రతిపాదన ముందుకు తెచ్చింది. ప్రజల నుంచి వ్యతిరేకత రావడంతో వెనక్కి తగ్గింది. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు మాత్రం అత్యుత్సాహం చూపి రాజముద్రను మార్చారు. ఎల్ఆర్ఎస్‌పై సందేహాల నివృత్తి కోసం ప్రభుత్వం

వివరాలు 2లో

## తెలంగాణకు వాతావరణ శాఖ భారీ హెచ్చరిక




## 12 రాజ్యసభ స్థానాలకు ఏకగ్రీవం

**• రాజ్యసభలో మెజార్టీ మార్క్ చేరిన బిజెపి**



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఆగస్టు 27 :** రాజ్యసభ ఉప ఎన్నికల్లో 12 స్థానాలూ ఏకగ్రీవమయ్యాయి. 9 రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న 12 రాజ్యసభ స్థానాల్లో ఉప ఎన్నికల నిర్వహణకు ఇటీవల ఈసీ నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. 21వరకు నామినేషన్లు స్వీకరి ంచగా.. తొమ్మిది స్థానాల్లో భాజపా, రెండు స్థానాల్లో ఆ పార్టీ మిత్రపక్షాలైన ఎన్సీపీ, ఆర్ఎల్ఎం అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. మరోవైపు, తెలంగాణ నుంచి కాంగ్రెస్ సీనియర్ నేత అభిషేక్ సింఘ్వీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తాజా పరిణామంతో ఎగువ సభలో ఎన్డీయే మెజార్టీ మార్కును అందుకుంది. తాజా ఎన్నికతో రాజ్యసభలో భాజపా బలం 96కి చేరగా.. మిత్రపక్షాలతో కలిపి ఎన్డీయే ఆ బలం 112గా ఉంది. దీనికితోడు అధికార పార్టీకి ఆరుగురు నామినేటెడ్, ఒక స్వతంత్ర సభ్యుడి మద్దతు కూడా ఉంది. తాజాగా కాంగ్రెస్ నుంచి ఒక సభ్యుడు గెలుపొందడంతో రాజ్యసభలో ప్రతిపక్షాల బలం 85కి పెరిగింది. రాజ్యసభలో ప్రస్తు తం మరో ఎనిమిది స్థానాలు ఖాళీగా ఉన్నాయి. జమ్మూకశ్మీర్‌లో నాలుగు, మరో నాలుగు నామి నేటెడ్ స్థానాలు ఖాళీగా ఉన్నాయి. దీంతో రాజ్యసభలో ప్రస్తుతం సభ్యుల సంఖ్య 237గా ఉండ గా.. ఇందుకు మెజార్టీ మార్కు 119గా ఉంది. కొత్త సభ్యులను కలిపి చూస్తే.. ఎన్డీయేకు రాజ్య సభలో మెజార్టీ ఉంది. కగ్రీవంగా ఎన్నికైన అభ్యర్థుల్లో ..కిరణ్ చౌధరి (భాజపా, హరి యాణా), మమతా మొహంతా (భాజపా, ఒడిశా), మిషన్ రంజన్ దాస్ (భాజపా, అస్సాం), రామే శ్వర్ తేలీ (భాజపా, అస్సాం), ధైర్యశీల్ పాటిల్ (భాజపా, మహారాష్ట్ర), రవ్‌నీత్ సింగ్ బిట్టూ (భాజ పా, రాజస్థాన్), ఉపేంద్ర కుశ్వాహా (రాష్ట్రీయ లోక్ మోర్చా, బిహార్), నితిన్ పాటిల్ (ఎన్సీ పీ-మహారాష్ట్ర-), మనన్ కుమార్ మిశ్ర (భాజపా, బిహార్), జార్జి కురియన్ (భాజపా, మధ్య ప్రదేశ్), రాజీబ్ భట్టాచార్య (భాజపా, త్రిపుర), అభిషేక్ మను సింఘ్వీ (కాంగ్రెస్- తెలంగాణ) ఉన్నారు.

## అక్రమ నిర్మాణాల్లో ఎవరున్నా వదలం

**- కూల్చివేతలు తప్పవన్న కమిషనర్ రంగనాథ్**

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 27:** బఫర్ జోన్లలో అక్రమంగా నిర్మాణాలు చేపడితే ఎవరినీ వదిలిపెట్టమని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. హైడ్రాలో మెంబర్స్‌గా మంత్రులు ఉన్నారు..అయినా సరే వారివి అక్రమనిర్మాణాలు అని తేలితే కూల్చేస్తామని హెచ్చరించారు. ఒవైసీకి చెందిన ఫాతిమా కాలేజీ, పల్లా రాజేశ్వర్ రెడ్డి, మల్లారెడ్డి కాలేజీ ల పై చాలా ఫిర్యాదులు వస్తున్నాయి. ఇప్పటికే విచారణ ప్రారంభించామని అన్నారు. చెరువుల్లో నిర్మాణాలు చేసుకునేందుకు పర్మిషన్ ఇచ్చిన అధికారులను గుర్తించాం.. వారిని త్వరలోనే జైలుకు పంపుతామన్నారు. త్వరలో హైడ్రా పోలీస్ స్టేషన్ ను ప్రారంభించ బోతున్నామన్నారు. హైడ్రా ఎవరికీ నోటీసులు ఇవ్వరు.. అక్రమంగా కట్టుకున్నారు అని విచారణలో తేలితే వెంటనే కూల్చివేస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు.



## బీజేపీ, బిఆర్ఎస్‌లు కుమ్మక్కైతేనే కవితకి బెయిల్: మంత్రి పొన్నం ప్రభాకర్



## యాదాద్రీశుడి సేవలో గవర్నర్ జిష్ణుదేవ్

(మొదటి పేజీ తరువాయి)

25 మంది జాతీయ, రాష్ట్ర స్థాయి అవార్డులు పొందిన రచయితలు, కళాకారులతో సమావేశం నిర్వహిస్తారు. మధ్యాహ్నం 3 గంటలకు వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలోని యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయానికి చేరుకొని పూజలు నిర్వహించిన అనంతరం సరస్సును సందర్శించనున్నారు. అక్కడి నుంచి జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురంలోని కోటగుళ్లను సందర్శించి పూజలు చేస్తారు. సాయంత్రం 6.30 గంటలకు ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం బుస్సాపురంలోని లక్నవరం సరస్సు వద్దకు చేరుకొని హరిత రిసార్ట్‌లో ఇతర అధికారులతో కలిసి రాత్రి బస చేయనున్నారు. బుధవారం ఉదయం 8 గంటలకు లక్నవరం నుంచి హనుమకొండ జిల్లా పర్యటనకు వెళ్లనున్నారు. 29న మధ్యాహ్నం 2.20 గంటలకు ఆలేరు మండలంలోని కొలనుపాక జైన దేవాలయాన్ని, సోమేశ్వర ఆలయాన్ని దర్శించుకుంటారు. మధ్యాహ్నం 3.30 గంటలకు భువనగిరి పట్టణ పరిధిలోని స్వర్ణగిరి ఆలయాన్ని సందర్శిస్తారు. సాయంత్రం 5.15 గంటలకు భువనగిరి కలెక్టరేట్‌లో రచయితలు, కళాకారులు,ప్రముఖులు,రాష్ట్ర జాతీయ అవార్డు గ్రహీతలను కలుస్తారు.

## రాజముద్రనే మార్చేస్తారా...?

(మొదటి పేజీ తరువాయి)

అన్ని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో హెల్ప్ డెస్కులను ఏర్పాటు చేయాలని ఆదేశించింది. వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో సోమవారం హెల్ప్ డెస్క్ బ్యానర్ ఏర్పాటు చేశారు. ఇందులో తెలంగాణ రాజముద్ర మార్చేశారు. అధికారిక రాజముద్ర కాకుండా కొత్తగా చేసి పెట్టారు. అధికారులు రాజముద్రను మార్చడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కేసీఆర్ ప్రభుత్వం వరంగల్ చారిత్రక గొప్పదనాన్ని తెలిపేలా రాజముద్రలో కాకతీయ కళాతోరణాన్ని పెడితే, మున్సిపల్ కార్పొరేషన్ విరుద్ధంగా వ్యవహరించిందని విమర్శిస్తున్నారు. వరంగల్ నగర ఔన్నత్యాన్ని తగ్గించేలా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## బీజేపీ, బిఆర్ఎస్‌లు కుమ్మకైతేనే కవితకి బెయిల్: మంత్రి పొన్నం ప్రభాకర్



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 27 :** కవితకు బెయిల్ అందరూ ఊహించిందే..బీజేపీ , బిఆర్ఎస్ లు కుమ్మక్కయి కవితకు బెయిల్ తెచ్చుకున్నారు.గత 10 సంవత్సరాలుగా కేంద్రంలో బీజేపీ రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికారం లో ఉంది. డిల్లీలో దోస్తీ,గల్లీలో కుస్తీ అని ఆనాటి నుండి మేము అంటూనే ఉన్నాం.కేంద్రంలో ప్రతి బిల్లుకు బీజేపీకి ప్రత్యేక విమానంలో పోయి సహకరించిన ఘనత బిఅర్ఎస్‌ది.రాష్ట్రానికి సంబంధించి ఎలాంటి ప్రయోజనాలు జరగకపోయినా రాజకీయ ప్రయోజనాల కోసం బీజేపీ కి తెలంగాణ ను తాకట్టుపెట్టిన పార్టీ బిఆర్ఎస్ ఈరోజు అదే తరహాలో 160 రోజులుగా జైల్లో ఉన్న కూతురు ను విడిపిచ్చుకోవడానికి తిరిగి బీజేపీ శరణు కోరారు. 10 సంవత్సరాల మీ స్నేహ బంధం వల్లె ఈ బెయిల్ వచ్చింది. మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో కూడా మీ స్నేహం బయట పడింది. కాంగ్రెస్ ను నివారించడానికి మీరు ఇద్దరు కలిసి ఓట్లు వేసుకున్నారు కాబట్టి మీకు సీట్లలో డిపాజిట్ రాలేదుతెలంగాణ లో ఉనికే లేని బీజేపీ కి 8 సీట్లు అందుకే వచ్చాయి.

## వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ మధ్య పొత్తు.. జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 27 :** వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ మధ్య పొత్తు ఉండొచ్చని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అనుమానం వ్యక్తం చేశారు.మంగళవారం ఆయన గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఈ రెండు పార్టీ చీకటి ఒప్పందంలో భాగంగానే కవితకు బెయిల్ మంజూరు అయిందని ఆరోపించారు. కవితకు బెయిల్ వస్తుందని మూడు నాలుగు రోజుల నుంచే ప్రచారం చేస్తున్నారని అన్నారు. న్యాయమూర్తులు తీర్పు ఇవ్వకముందే వీళ్లు బెయిల్ వస్తుందని ఫిక్స్ అయిపోయారని అన్నారు.ఈ రెండు పార్టీలు ఎప్పటినుంచో ఒప్పందంలో ఉన్నాయని తెలిపారు. అందుకే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ డమ్మీ పాత్ర పోషించిందని విమర్శించారు. కేవలం బీజేపీకి లబ్ధి చేకూర్చేందుకే బీఆర్ఎస్ అలా చేసిందని అన్నారు. కవిత బెయిల్ విషయంలో ఇది మరోసారి రుజువైందని చెప్పారు. మెదక్ పార్లమెంట్ స్థానాన్ని కూడా కవిత కోసమే వదులుకున్నారని అన్నారు.




# డాక్టర్ రమేష్ కుమార్ జీవితం నేటి యువతకు ఆదర్శం

**- దీపాల కాంతిలో వైద్యచార్యులు డాక్టర్ రమేష్ కుమార్**






**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(డా.పి.సైదులు), ఆగస్టు27:** ఉన్నత చదువులు చదివారు.గొప్ప గొప్ప ఉద్యోగ అవకాశాలు తలుపు తట్టినా ఆశయం వెంటే ఆయన నడిచారు.త్యాగనిరతికి నిలువుటద్దం.ఆదర్శానికి నిలువెత్తు సాక్ష్యం.నిరాడంబర జీవితం.నిస్వార్ధ ప్రజాసేవ ఆయన సొంతం.ఆయన నిస్వార్ధ జీవితం ఆదర్శప్రాయం.నిరాడంబరత అనుసరణీయం ఆయనే ప్రముఖ ఈఎన్టీ వైద్యులు డాక్టర్ సైదుగారి రమేష్ కుమార్.వరంగల్లో చెవి,ముక్కు,గొంతు రోగుల నోటిలో ఉన్న పేరు డాక్టర్.రమేష్ కుమార్.అపాయింట్మెంట్ ఆలస్యమైన ఆయన కొరకు ఎన్ని రోజులైనా ఎదురుచూస్తారు. డాక్టర్.రమేష్ కుమార్ సాధ్యమైనంత ఉత్తమమైన సంరక్షణను పొందేలా చూసుకుంటారనే నమ్మకాన్ని రోగులకు కల్పించారు.కామారెడ్డి జిల్లా మల్కాపూరం గ్రామంలో 3వ తేది జూలై 1957వ సంవత్సరంలో నారాయణ గౌడ్, బాలమణి దంపతులకు డాక్టర్ సైదుగారి రమేష్ కుమార్ జన్మించారు.ప్రైమరీ విద్యాభ్యాసం 4వ తరగతి వరకు మల్కాపూరం గ్రామంలో పూర్తి చేశారు. తనకు చదువుపై



ఉన్న ఆసక్తితో ఐదో తరగతి నుంచి పదవ తరగతి వరకు ప్రతిరోజు మూడు కిలోమీటర్ల వరకు నడుచుకుంటూ వెళ్లి గ్రామంలో విద్యుత్ సౌకర్యాలు లేకున్నా రోజుల్లో కిరోసిన్ దీపాల క్రింద కూర్చోని తన 10వ తరగతి వరకు ఆయన విద్యాభ్యాసం పూర్తి చేశారు.రమేష్ చిన్నాన గంగారాం, మేనమామ శ్రీశైలం గౌడ్ ల స్ఫూర్తితో హైదరాబాద్ లో ఇంటర్మీడియట్ బైపీసీ తీసుకొని మెడికల్ సీటు సాధించారు.1976-1983 వ సంవత్సరంలో ఉస్మానియ యునివర్సిటీలో ఎంబీబీఎస్ పూర్తి చేశారు.కాకతీయ మెడికల్ కాలేజీ లో ఏంఎస్ పూర్తిచేసి గోల్డ్ మెడల్ పొందారు.కాకతీయ మెడికల్ కాలేజీలో 1984-1987 వ సంవత్సరంలో ఏంఎస్- డిఎల్ఓ పూర్తి చేశారు.**వైవాహిక జీవితం:** 1984 వ సంవత్సములో డాక్టర్ సైదుగారి రమేష్ కుమార్ సుకన్యని వివాహమాడారు.వీరికి సంతానంగా కుమారుడు జన్మించారు.కుమారుడు ఉదయ్ కిషోర్ కోడలు స్నేహ సాఫ్ట్వేర్ ఇంజినీర్ గా అమెరికాలో స్థిరపడ్డారు.మనువడు వేధాన్ష్,మనవరాలు మైరా. **ఉద్యోగం-పదోన్నతలు:** కాకతీయ మెడికల్ కాలేజీలో పీజీ పూర్తి చేయగానే ఒక సంవత్సరం ఆదిలాబాద్ జిల్లా దండేపల్లిలో ఒక సంవత్సరం ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రిలో 1987 నుంచి 1988 వరకు పనిచేశారు.వరంగల్ లో 1988వ సంవత్సరం కాకతీయ మెడికల్ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా,2001 వ సంవత్సరంలో అసోసియేట్ ప్రొఫెసర్ గా,2006 వ సంవత్సరంలో ప్రొఫెసర్ గా పనిచేశారు.ప్రొఫెసర్ ఈఎన్టీ పై ఆపరేషన్ మెళుకువలను 28 బ్యాచుల ఎంబిబిఎస్,ఎంఎస్ విద్యార్థులకు బోధించారు.2014వ సంవత్సరం జూన్ నుండి 2015 జూలై వరకు తెలంగాణ రాష్ట్ర మొట్టమొదటి కాకతీయ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా పని చేశారు.2015వ సంవత్సరంలో రిటైర్మెంట్ తీసుకున్నారు. 2014 వ సంవత్సరంలో ఈఎన్టీ వైద్యుల మొట్టమొదటి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఉత్తమ డాక్టర్‌గా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా రెండుసార్లు అవార్డులు అందుకున్నారు. **వైద్య సేవలో డాక్టర్ రమేష్ కుమార్:** రిటైర్మెంట్ తర్వాత కూడా ఈఎన్టీ సర్జన్‌గా ప్రైవేటు ప్రాక్టీస్‌ల కొనసాగుతున్నారు. అదేవిధంగా చాల్మెడ ఆనందరావు మెడికల్ కాలేజీలో ప్రస్తుతం టీచింగ్ లో పీజీ విద్యార్థులకు విధ్యని బోధిస్తున్నారు.



**ఉచిత వైద్య శిబిరాలు-అవగాహన సదస్సులు:** కామారెడ్డి జిల్లా మల్కాపూరం గ్రామంలో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించారు.అదేవిధంగా మిరియలగూడలో ఏర్పాటు చేసిన కన్వరెన్స్ కార్యక్రమానికి డాక్టర్ ఎస్.రమేష్ కుమార్‌కి పూర్వ విద్యార్థులు 12మంది కలిసి రూ.3లక్షల రూపాయలతో ఓరేషన్‌కి స్వచ్ఛందంగా విరాళాలు అందజేశారు. **బ్యాడ్మింటన్ అధ్యక్షుడిగా సేవలు:** వరంగల్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడిగా 2017వ సంవత్సరంలో డాక్టర్ సైదుగారి రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.వరంగల్ జిల్లాలోని బ్యాడ్మింటన్ లో ప్రతి రెండు సంవత్సరాలకు ఒక్కసారి రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ లను డాక్టర్ రమేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. **పింగళి వేంకటేశ్వర రావు (ఫెడరేషన్ ఆఫ్ ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు):** డాక్టర్ రమేష్ కుమార్ జీవితం నేటి యువతకు ఆదర్శం.ఆయన గ్రామీణ కుటుంబంలో జన్మించి కష్టపడి చదువుకొని ఉన్నత స్థితిలో ఉన్నారని కొనియాడారు.వైద్య రంగంలో ఆయన స్ఫూర్తి నేటి తరం వైద్యులకు ఆదర్శమైందని పీవీ రావు తన అభిప్రాయాన్ని తొలి అక్షరం దినపత్రిక తో పంచుకున్నారు. రమేష్ వైద్యుడే కాక మానవతావాది. కళలు,క్రీడల పట్ల ఉన్న ఆసక్తి ఎంతో మంది కళాకారులకు ప్రోత్సహాన్ని,క్రీడాకారులకు ఆర్థిక సహాయం అందచేసిన మహా మనీషి డాక్టర్.రమేష్ కుమార్.**చిలుకూరి రాజేందర్ (బిజినెస్ మ్యాన్):** కామారెడ్డి జిల్లా మల్కాపూరం గ్రామంలో మొట్టమొదటి డాక్టర్ గా డాక్టర్ రమేష్ కుమార్ చరిత్ర సృష్టించారు.**నిమ్మ మోహన్ రావు మాజీ ఫిజికల్**



**డైరెక్టర్:** 2014 వ సంవ్సరములో ఈఎన్టీ వైద్యుల మొట్టమొదటి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా రమేష్ కుమార్ ఎన్నిక అవ్వడం అనేది అప్పట్లో ఒక సంచలనం.**బజ్జూరి వైకుంఠం (బంగారం వ్యాపారవేత్త):** రిటైర్మెంట్ తర్వాత కూడా చాల్మెడ ఆనందరావు మెడికల్ కాలేజీలో ప్రస్తుతం టీచింగ్ లో పీజీ విద్యార్థులకు విధ్యని బోధించడం ఆయన నిబద్ధతకు నిదర్శనం.**గిరిధర్ చారి (బంగారం వ్యాపారవేత్త):** తనలాగా అందరు ఉండాలని కోరుకొని అందుకోసం పరితపించే మనీషి డాక్టర్ రమేష్ కుమార్.**బండారి కుమార్ స్వామి (రోటరీ క్లబ్ అధ్యక్షులు వరంగల్):** నీతి నిజాయితీలకు,నిస్వార్ధతకు డాక్టర్ రమేష్ కుమార్ మారుపేరు.ఆయన నిరాడంబరత అద్వితీయమైనది.**నాగ కిషన్ (బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా ట్రెజరర్):** వరంగల్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడిగా 2017వ సంవత్సరంలో ఏకగ్రీవంగా ఎన్నికైన నుంచి నేటి వరకు అనేక కార్యక్రమాల్లో ఆయన మార్క్ చూపిస్తు న్నారు.**ఎస్.శ్రీనివాస్ రావు (నిజామాబాద్ ఏసీపీ):** డాక్టర్ రమేష్ కుమార్ ఏక సంతాగ్రహి.ఏదైనా ఒకసారి వింటే ఇక అది మైండ్‌లో ఫిక్స్ అయిపోతుంది. **సంజీవ రావు (మాజీ అడిషనల్ ఎస్పీ):**డ్యాన్సింగ్ లో ఇప్పటికీ ఆయన మక్కువ చూపుతారు. కల్చరల్ యాక్టివిటీ అంటే రమేష్ కుమార్‌కి ఇష్టం ఎక్కువ.

## సెప్టెంబర్ 17 నుంచి ప్రజా పాలన సభలు

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్య కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా చొంగ్తూ, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిశోర్, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి ఈ సమావేశంలో పాల్గొన్నారు.హెల్త్ డిజిటల్ కార్డుల జారీకి ఎలాంటి పద్ధతి అనుసరించాలి ప్రతి ఒక్కరి హెల్త్ ప్రొఫైల్ను నమోదు చేసేందుకు ఏయే వైద్య పరీక్షలు చేయాలి.. గ్రామాల్లోనే హెల్త్ చెకప్ శిబిరాలు ఏర్పాటు చేయాలా రాష్ట్రంలో ఉన్న లాబోరేటరీల సాయం తీసుకోవాలా? వెంటనే పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాలని ముఖ్యమంత్రి వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు.హెల్త్ డిజిటల్ కార్డుకు సంబంధించి ఫ్రాన్స్లో ఉత్తమమైన విధానం అనుసరిస్తున్నారని ఇటీవల విదేశీ పర్యటనలో తనను కలిసిన ప్రతినిధులు చెప్పారని, అక్కడ అనుసరించే విధానాన్ని పరిశీలించాలని అధికారులకు సూచించారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ వైద్య సేవలకు, సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందించేందుకు ఇకపై రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసే హెల్త్ కార్డు ప్రామాణికంగా ఉంటుందని సీఎం అన్నారు.**ఆరోగ్యంతో చెలగాటమాడితే సస్పెండ్...** సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. డెంగ్యూ, చికున్ గున్యా, వైరల్ జ్వరాలతో వివిధ ఆసుపత్రుల్లో పెరుగుతున్న కేసులపై ఆందోళన వ్యక్తం చేశారు. వ్యాదులు రాకముందే తగిన నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.గ్రేటర్ హైదరాబాద్తో పాటు రాష్ట్రంలోని అన్ని పట్టణాలు, గ్రామాల్లో దోమల నిర్మూలనకు ఫాగింగ్, స్ప్రే ముమ్మరం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. జీహెచ్ఎంసీ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో ఫాగింగ్ క్రమం తప్పకుండా జరిగేలా చూడాలని, ఎప్పటికప్పుడు అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి తనిఖీలు చేయాలని సీఎం ఆదేశించారు. పని చేయని ఉద్యోగులను, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు చేపట్టే చర్యల పట్ల ఉదాసీనంగా వ్యవహరించే వారిని సస్పెండ్ చేయాలని సీఎం హెచ్చరించారు.జీహెచ్ఎంసీ పరిధిలోని అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్ సమన్వయంతో పని చేయాలని సీఎం ఆదేశించారు. అవసరమైతే పోలీసు విభాగం, స్వచ్ఛంద సంస్థలు, మీడియా సహకారంతో సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి సూచించారు. అన్ని జిల్లాల్లోనూ కలెక్టర్లు, పంచాయతీరాజ్ అధికారులు సీజనల్ వ్యాధులపై వెంటనే ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. అన్ని జిల్లాల్లో కలెక్టర్లు క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని, పలు గ్రామాలు, పట్టణాలకు వెళ్లి పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని సూచించారు. డెంగ్యూ, చికున్ గున్యా కేసులు నమోదైన ప్రాంతాలకు వెళ్లి కారణాలను గుర్తించాలని, అవసరమైన పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు.


## తెలంగాణకు వాతావరణ శాఖ భారీ హెచ్చరిక

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 27 :** తెలంగాణలో మరో ఆరు రోజుల పాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రేపటి నుంచి పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.మరో ఆరు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది.తేలికపాటి నుంచి మోస్తరు లేదా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది.ఈ మేరకు



మంగళవారం ప్రకటన జారీ చేసింది. 29 ఆగస్టు, 2024 నాటికితూర్పు మధ్య, ఆనుకుని ఉన్న ఉత్తర బంగాళా ఖాతంలో తాజా అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంది. తదుపరి 2 రోజుల్లో ఇది పశ్చిమ-వాయువ్య దిశగా కదులుతూ దక్షిణ ఒరిస్సా.. ఉత్తర ఆంధ్రప్రదేశ్ కు దగ్గరగా వెళ్లే అవకాశం ఉంది.వీటి ప్రభావంతో తెలంగాణలో కూడా వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ కేంద్రం పేర్కొంది.ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపింది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తా యని వెల్లడించింది. ఆగస్టు 31 నుంచి సెప్టెంబరు 2వ వరకు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ పేర్కొంది.

# ఇంగ్లీషు బోధనకి ప్రణాళికాబద్ద చర్యలు తీసుకోవాలి: జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఆగస్టు27:** ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు బోధన మెరుగుపరచడానికి ప్రణాళికాబద్ద చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో విద్యాశాఖ అధికారులు,ఇంగ్లీష్ మాధ్యమ ఉపాధ్యాయులతో ఇంగ్లీష్ బోధనపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం బోధన మెరుగుకు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేయాలన్నారు. ప్రతి పాఠశాలలో అరగంట క్రీడలకు అన్ని తరగతుల వారికి,అరగంట ఇంగ్లీష్ బోధన ఎంపిక చేసిన తరగతుల వారికి తప్పక ప్రతిరోజు కేటాయించాలని, ఈ దిశగా రోజువారి టైం టేబుల్ రూపకల్పన చేయాలని అన్నారు.తరగతిలో సంభాషణ పూర్తిగా ఇంగ్లీష్ లో జరిగేలా చూడాలన్నారు.ప్రతి విద్యార్థి, గ్రామర్ దోషాలున్న ఇంగ్లీష్ లో మాట్లాడగలిగేలా ప్రోత్సాహం ఇవ్వాలన్నారు.తెలుగు మీడియం చదివి, తెలుగు ప్రాధాన్యతతో ఉన్న ఉపాధ్యాయులకు ఇంగ్లీష్ పై పట్టు కలిగేలా శిక్షణ కు చర్యలు తీసుకోవాలని అన్నారు.స్పోకెన్ ఇంగ్లీష్ కోర్సులు తదితర వాటిలో ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చి,ఇంగ్లీష్ మాధ్యమంలో విద్యార్థులను తీర్చిదిద్దేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.పాఠశాలలకు సరఫరా చేసిన ఐఎఫ్పి ప్యానెళ్లను ఇంగ్లీష్ పై పిల్లలకు ఉత్సాహం కలిగేలా మంచి కాంటెంట్ గల గేయాలు,చిత్రాలు ప్రదర్శించి వారి దృష్టిని ఇంగ్లీష్ పై మళ్లేలా చూడాలన్నారు. నియోజకవర్గానికి ఒక పాఠశాలను ఎంపికచేసి, ప్రయోగాత్మకంగా ఒక ఇంగ్లీష్ ల్యాబ్ ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు.విద్యార్థుల్లో నమ్మకం కలిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. భాష అనేది ఒక ఆయుధమని,ఈ దిశగా ఇంగ్లీష్ భాష పిల్లలు నేర్చుకోవాలనే ఆకాంక్ష కలిగేలా ఉపాధ్యాయులు చూడాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, ఏఎంఓ జి.రవి,ఇంగ్లీష్ ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, జగదీష్,రామనాధం,వసంత,ఎస్.రవి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయునికి ఘనమైన సన్మానం

**- తపస్ ఆధ్వర్యంలో మోడల్ స్కూల్లో సన్మానం**



**తొలి అక్షరం/మరిపెడ,ఆగస్టు27:** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మహబూబాబాద్ జిల్లా ఆధ్వర్యంలో తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని స్థానిక వందేమాతరం ఫౌండేషన్ లో గురువందనం కార్యక్రమాన్ని పురస్కరించుకుని మరిపెడ మోడల్ స్కూల్ ఆంగ్లోపాధ్యాయులు లూనావత్ శంకర్ ని ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుతో పాటు షీల్డు,సర్టిఫికెట్ లను బహుకరించి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి,టిపియుఎస్ రాష్ట్ర అధ్యక్షులు కానుగంటి హనుమంతరావు,టిపియుఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్,టిపియుఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జిల్లా వాణీదేవి, టిపియుఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్నాల రాజశేఖర్, సభాధ్యక్షులు జంజిరాల నాగరాజు, టిపియుఎస్ జిల్లా అధ్యక్షులు సన్మాన గ్రహీత లూనావత్ శంకర్ ని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎలియట్ ప్రేమ్ కుమార్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొని అభినందించారు.

## కవిత బెయిల్ మంజూరి పట్ల హర్షం వ్యక్తం చేసిన తలారి గౌస్



**తొలి అక్షరం/నర్సింహులపేట,ఆగస్టు27:** బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఎలాంటి ఆధారాలు లేకుండా ఏసీబీ సిబిఐ ఈడి కేంద్ర ప్రభుత్వం యొక్క కనుసన్నలో ఉన్నది కనుక ఆమెను విట్నెస్ గా చేర్చిన ఏసీబీ అధికారులు చివరకు బాధితురాలు నేరస్తురాలిగా చేర్చి ఎలాంటి ఆధారాలు లేకుండా 168 రోజులు జైల్లో పెట్టి ఇబ్బందికి గురిచేసిన బిజెపి,కాంగ్రెస్ నాయకులు తప్పు దోవ పట్టించడం జరిగిందని గౌస్ టిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి మంగళవారం మండల కేంద్రంలోని తొలి అక్షరంతో అన్నారు. సర్వోన్నతమైన సుప్రీంకోర్టు న్యాయస్థానం సుప్రీంకోర్టు కవితకు బెయిల్ మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## పర్వతగిరి స్కై ఇంటర్నెట్‌లో ఆర్టీసి కార్గో ప్రారంభం

**తొలి అక్షరం/పర్వతగిరి,ఆగస్టు27:** పర్వతగిరి మండల కేంద్రంలోని చౌరస్తాలో గల స్కై ఇంటర్నెట్ లో ఆర్టీసి కార్గో సేవలు మంగళవారం వరంగల్ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ పవన్ కుమార్ ప్రారంబించారు. తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర తదితర ప్రాంతాలకు తక్కువ సమయంలో కొరియర్ సేవలు అందుబాటులో ఉంటాయని ఆయన అన్నారు. వ్యాపారస్తులు, రైతులు, మండల ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ రీజియన్ సేల్స్ లీడర్ ఎస్.రామయ్య, కార్గో ఏజెంట్ అశోక్‌లు ఉన్నారు.

## కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందిన డి.శ్రీనివాస్




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఆగస్టు27:** కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్‌గా డి.శ్రీనివాస్ పదోన్నతి పొందారు. మంగళవారం కార్యాలయంలో షీ టీం డైరెక్టర్ జనరల్ డిజీ షికా గోయల్చే పదోన్నతి స్వీకరించిన హెడ్ కానిస్టేబుల్ డి.శ్రీనివాస్ అతని యూనిఫామ్ పై హెడ్ కానిస్టేబుల్ బ్యాడ్జిను లాంచన ప్రాయంగా పిన్చేసి అతనిని కొత్త ర్యాంకుకి పదోన్నతి ఇచ్చారు.

## మాజీ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్ధన్ రెడ్డిని కలిసిన జేఏసీ రాష్ట్ర చైర్మన్ ఆర్కే వెంకటేష్

**తొలి అక్షరం/హనుమకొండ ప్రతినిధి, 27 :** కమలాపురం మండలంలో మంగళవారం జరిగిన ఒక ప్రైవేట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కాటేపల్లి జనార్ధన్ రెడ్డి ని, పిఆర్టియు తెలంగాణ హనుమకొండ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఉపాధ్యక్షులు, జేఏసీ రాష్ట్ర చైర్మన్ రావులకర్ వెంకటేష్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా ఇష్ట గోష్టిగా పలు రాజకీయ అంశాలపై సుదిరి గంగ చర్చించారు.



## డ్రైనేజీ వ్యవస్థను పటిష్ఠం చేయడానికి కృషి

**- రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్,సహకార,చేనేత జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**





**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఆగస్టు27:** వర్షపు నీటితో ఇబ్బందులు తలెత్తకుండ డ్రైనేజీ వ్యవస్థను పటిష్ఠం చేస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్,సహకార,చేనేత జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.మంగళవారం మంత్రి నగరంలోని 29వ డివిజన్ ప్రకాష్ నగర్ లో రూ.95 లక్షల వ్యయంతో నిర్మించనున్న వర్షపు నీటి డ్రైనేజీ, సిసి రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి శంఖుస్థాపన చేశారు.నిర్మాణ పనులు నాణ్యతతో నిర్ణీత సమయంలోగా పూర్తి చేసేలా అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. నగర మేయర్ పునకొల్లు నీరజ, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర్లు,కార్పొరేటర్లు కొప్పెర సరిత ఉపేందర్,మేడారపు వెంకటేశ్వర్లు, లకావత్ సైదులు,గజ్జల లక్ష్మి వెంకన్న,పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్,మునిసిపల్ ఇఇ కృష్ణలాల్,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి లక్ష్యం..తెలంగాణలో రాజ్యాధికారం

**- జిల్లా ఉపాధ్యక్షులు అడ్వకేట్ తుంపెళ్ల శ్రీనివాస్**



**తొలి అక్షరం/నెల్లికుదురు,ఆగస్టు27:** తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారం లోకి రావటమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని జిల్లా ఉపాధ్యక్షులు అడ్వకేట్ తుంపిళ్ల శ్రీనివాస్ అన్నారు.మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమం 2024 కార్యశాఖ వద్ది భవాని ప్రసాద్ అధ్యక్షతన విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు అడ్వాకేట్ తుంపీళ్ళ శ్రీనివాస్ గారు వచ్చేసి సభ్యత్వ నమోదు కార్యక్రమం 2024 గురించి దిశా నిర్దేశం చేయడం జరిగింది. వద్ది భవాని ప్రసాద్ మాట్లాడుతూ ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం గ్రామ స్థాయిలో బూత్ అధ్యక్షుల నిరంతరం శ్రమిస్తూ, మన భారతీయ జనతా పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గ్రామల ప్రజలకి వివరంగా వివరిస్తూ,నరేంద్రమోదీ నాయకత్వానికి భారతీయ జనతా పార్టీకీ మద్దతుగా ప్రజలందరూసభ్యత్వం తీసుకోవాలి కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నాగయ్యశాస్త్రి మన ప్రధాన కార్యదర్శి మండల ప్రధాన కార్యదర్శి బాలగాని రంజిత్ గౌడ్, ఉపాధ్యక్షులు నల్లాని పాపారావు జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు కోటగిరి అశోక్, మండల ప్రధాన కార్యదర్శి రంజిత్ గౌడ్ బాలగాని జిల్లా ఎస్సి ప్రధాన కార్యదర్శి రామచందర్, మండల మహిళా అధ్యక్షురాలు రజిత రెడ్డి ,కిసాన్ మోర్చా అధ్యక్షులు మౌర్య వీరన్న ,యువ మోర్చా అధ్యక్షులు భాదవత్ సురేష్,సీనియర్ నాయకులు కొత్త ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు మోహన్ రావు , జనరల్ సెక్రటరీ దుస్సా యాకన్న, వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## విష జ్వరాలతో అల్లాడుతున్న మండల ప్రజలు

**- భయభ్రాంతులకు గురవుతున్న మున్సిపాలిటీ, తొర్రూరు మండలంలోని గ్రామాలు**

**- ఇప్పటికే ముగ్గురి ప్రాణాలు బలి తీసుకున్న పట్టించుకోని ప్రజా ప్రతినిధులు అధికారులు**



**తొలి అక్షరం/తొర్రూరు రూరల్,ఆగస్టు27:** తొర్రూరు మండలం మరియు పట్టణ మున్సిపాలిటీ పరిధిలో గత పది రోజుల వ్యవధిలో విష జ్వరాలతో ముగ్గురు మృతి చెందడం ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తుంది. ప్రజా పాలనలో పట్టించుకోని ప్రజల ప్రాణాలు. అటకెక్కిన పారిశుద్ధం, పారిశుద్ధ నిర్వహణలో తొర్రూర్ మున్సిపాలిటీ మరియు మండలంలోని అన్ని గ్రామాలలో పూర్తిగా విఫలమయ్యారని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎర్రం రాజు అన్నారు. విష జ్వరాలతో అల్లాడుతున్న ప్రజలు పట్టించుకోని స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రజల ఆరోగ్యలతో ఆడుకోవద్దు మున్సిపాలిటీ మరియు గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ మరియు దోమల నిర్మూలన డెంగ్యూ చికెన్ గునియా మలేరియా విష జ్వరాలపై వెంటనే అధికారులను అప్రమత్తం చేయాలి ప్రజలకు సీజనల్ వ్యాధుల నుండి రక్షించాలి వ్యాధులపై అవగాహన కల్పించాలనీ వారు కోరారు.

## రైతు రుణమాఫీ.. హర్షం వ్యక్తం చేస్తున్నరైతులు

**- రైతుల పక్షాన సీఎం, డోర్నకల్ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు**

**- కొమ్ములవంచ కాంగ్రెస్.పార్టీ ఆధ్వర్యంలో**

**- జిల్లా కాంగ్రెస్ నాయకులు తోట సురేష్**






**తొలి అక్షరం/నర్సింహులపేట,ఆగస్టు27:** రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ లోపు రుణాలను మాఫీ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీసుకున్న నిర్ణయంపై హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీకి హర్షం వ్యక్తం చేస్తూ మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం లోని కొమ్ములవంచ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో.మంగళవారం ఆదర్శ రైతు, జిల్లా కాంగ్రెస్ నాయకులు తోట సురేష్ ఆధ్వర్యంలో రైతులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రు నాయక్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు తోట సురేష్ మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్ల పరిపాలనలో రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని వరంగల్ డిక్లరేషన్ లో హామీ ఇచ్చిన విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసి చూపించారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతగా గ్రామంలోని సుమారు 50 మంది రైతులతో కలిసి పాలాభిషేకం చేయడం రైతులంతా సంతోషం వ్యక్తం చేస్తున్నట్టు ఆయన తెలిపారు. కొంత మంది రైతులకు సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ కాకపోతే వాటిని కూడా తొందరలోనే రుణమాఫీ వస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుద్దేటి శంకర్, పిఏసిఎస్ డైరెక్టర్ డోనికని లక్ష్మయ్య, ఎండి అమీర్ పాష, మాజీ ఉపసర్పంచ్ లక్ష్మీనారాయణ, నాయకులు దొంతు నరసయ్య, దొంతు వెంకన్న, మైదం రామన్న, దాసరి వెంకన్న, ఓర్సు నాగన్న, మురళి, దాసరి లక్ష్మీనారాయణ, డి రామూర్తి, ఉప్పల రాములు, కుల్ల యాకయ్య, దాచుపల్లి వెంకన్న, పుప్పాల సీనయ్య, సత్తయ్య, తోట భరత్, గద్దల సంజీవ, గద్దల ఉపేందర్, మైదం సత్తయ్య, తుంపిల వెంకన్న, దాసరి శ్యాము, ఓర్సు వెంకటమ్మ, కృష్ణ, సుధాకర్, రవీందర్, బుచ్చం, ఆయిల్ సురేష్, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ పురుగుల మందులు అమ్మిన ఆగ్రో ఏజెన్సీ లైసెన్స్ రద్దుచేయాలి

**- రైతులకు నష్టపరిహారం చెల్లించాలి**

**తొలి అక్షరం/పర్వతగిరి,ఆగస్టు27:** పర్వతగిరి తహసిల్దార్ ప్రతిపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి అఖిలభారత రైతు సభ వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ మాట్లాడుతూ పర్వతగిరి మండలం పెద్దతండలోని ఆగ్రో ఏజెన్సీ నకిలీ పురుగుల మందులు అమ్ముతున్న స్థానిక వ్యవసాయ శాఖ అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లనే ఆగ్రో ఏజెన్సీ యజమాన్యం నకిలీ పురుగుల మందులు 15 మంది రైతులు కొనుగోలు చేసేదాకా వ్యవసాయ శాఖ అధికారులకు తెలియకపోవడం విడ్డూరంగా ఉంది.ఈ షాపులో టీ ఫ్లవర్ చెందిన బయో కెమికల్ మందులు కొనుగోలు చేసిన రైతులు 45 ఎకరాల పత్తిపై పిచ్చికారి చేస్తే ఆకులు కాయలు మాడిపోయిన పంట నష్టపోయిన రైతులకు ఆగ్రో ఏజెన్సీ ద్వారా ఎకరానికి ఐదు లక్షల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అంతేకాకుండా ఆగ్రో ఏజెన్సీ యజమానిపై నామ మాత్రం కేసు పెట్టి చేతులు దులుపుకోవాలని అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారని అనుమానం వ్యక్తం చేశారు. విషయంపై జిల్లా కలెక్టర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జోక్యం చేసుకొని పర్వతగిరి మండలంలో ఈ లాంటి సంఘటనలు పునరువృత్తం కాకుండా చూడవలసిన బాధ్యత అధికారులపై ఉందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు కట్ట వీరభద్రయ్య బిసి నాయకులు దొమ్మటి వీరస్వామి రైతు సంఘం నాయకులు కే నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు: మంత్రి తుమ్మల

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఆగస్టు27:** ప్రభుత్వ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.మంగళవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ రెవెన్యూ, హౌజింగ్ అధికారులతో రెవెన్యూ, హౌజింగ్ పై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ....ప్రభుత్వ స్థలాల పరిరక్షణ బాధ్యత మనపై ఉందన్నారు. ప్రభుత్వ స్థలాలను గుర్తించి, ఫెన్సింగ్ ఏర్పాటుచేసి, రక్షణ చర్యలు చేపట్టాలన్నారు.పేదలకు ఇండ్ల స్థలాల పంపిణీ, ప్రభుత్వ భవిష్యత్ అవసరాలకు,పరిశ్రమలు, అభివృద్ధి కి స్థలాలు ఎంతో అవసరమన్నారు. రఘునాధపాలెం మండలంలో అక్రమ మైనింగ్ కార్యకలాపాల నియంత్రణ కు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు.మైనింగ్, పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకొని అక్రమ మైనింగ్ కి అడ్డుకట్ట వేయాలన్నారు.ఖమ్మం అర్బన్ మండలం గోళ్లపాడు చానల్ పై ఆక్రమణల తొలగింపుపై చర్యలు చేపట్టాలన్నారు.ప్రభుత్వ జీవో 58,59 లపై న్యాయబద్ధంగా లేని వాటిపై చర్యలు తీసుకోవాలన్నారు.తిరస్కరించిన దరఖాస్తులకు సంబంధించి స్థలాలను స్వాధీనం చేసుకుని,ఫెన్సింగ్



ఏర్పాటు,రక్షణ చర్యలు చేయాలన్నారు. రోడ్డు ఆక్రమణలు,అభివృద్ధి పనులకు అడ్డుగా ఉన్నచోట ప్రత్యామ్నాయ స్థలం చూపాలన్నారు.రోడ్ల విస్తరణ పై దృష్టి పెట్టాలన్నారు.ఎన్ఎస్పీ భూములకు సంబంధించి చట్టబద్ధంగా స్థలాల పంపిణీ, ఆక్రమణలపై సమగ్ర నివేదిక సమర్పించాలన్నారు.చెరువులు, కాల్వల స్థలాల పరిరక్షణ చేయాలన్నారు.డంపింగ్ యార్డ్ వద్ద ఏరోజుకారోజు తడి, పొడిచెత్త వేరుచేయడం, డిస్పోజ్ చేయడం జరగాలన్నారు.రహదారుల కిరువైపుల మొక్కలు నాటేటప్పుడు,విస్తరణ,కరంట్ లైన్లను దృష్టిలో పెట్టుకొని,భవిష్యత్ అవసరాల మేరకు చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌళిక సదుపాయాల కల్పన కు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.నిర్మాణం చేపట్టిన అన్ని డబుల్ బెడ్ రూం ఇండ్లకు సంబంధించి, అధికారులు అన్ని కాలనీలు సందర్శించి, నిర్మాణ పనుల పరిస్థితి ని తనిఖీ చేయాలన్నారు. ప్రారంభించిన ఇండ్లు పునాది, లెంటల్, స్లాబు వరకు, తుది దశలో ఉన్న ఇండ్ల పరిస్థితి వారిగా సమగ్ర నివేదిక సమర్పించాలని, ఇండ్ల నిర్మాణం పూర్తిచేసి, లబ్దిదారులకు అందజేయడానికి అవసరమైన నిధుల వివరాలు సమర్పించాలని మంత్రి అన్నారు.సమీక్షలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ....గుర్తించిన స్థలాల పరిరక్షణకు ఫెన్సింగ్ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ స్థలాల పరిరక్షణ కు అన్ని చర్యలు చేపట్టనున్నట్లు ఆయన అన్నారు. వివిధ దశల్లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పరిస్థితిపై అధికారులు నివేదిక సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్,డిఆర్డీవో సన్యాసయ్య, డిఆర్వో ఎం. రాజేశ్వరి, ఖమ్మం ఆర్డీవో జి.గణేష్,ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు,ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి,గిరిజన సంక్షేమ శాఖ ఇఇ తానాజీ, ఇర్రిగేషన్ ఇఇ అనన్య,హౌజింగ్ ఇఇ శ్రీనివాస్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సుబ్లేడు వద్దు బచ్చోడు మండలమే కావాలి

**- రామ సహాయం అరవింద రెడ్డి డిమాండ్**

**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఆగస్టు27:** 25 గ్రామాలకు సెంటర్ గా రవాణా సౌకర్యం. పరిపాలన సౌలభ్యం కోసం బచ్చోడు గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని బచ్చోడు మండల సాధన కమిటీ అఖిలపక్షం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారికి పాలేరు నియోజకవర్గ క్యాంపు కార్యాలయం కూసుమంచిలో 18 గ్రామపంచాయతీల తీర్మానాలు. 8 ఎంపీటీసీల తీర్మానాలతో వినతి పత్రం ఇవ్వడం జరిగినది.ఇటీవల కాలంలో సుబ్లేడు గ్రామంలో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని ఆదేశాలు ఇచ్చారని అలాంటి ఆదేశాలను విరమించి గ్రామాల ప్రజలకు సెంటర్ గా ఉన్న బచ్చోడు గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తే ప్రజలకి రాకపోకలకు. పరిపాలన సౌలభ్యం కు. రవాణాకు అన్ని విధాల అనుకూలంగా ఉన్నటువంటి బచ్చోడు గ్రామాన్ని ఆలోచించి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు బచ్చోడు గ్రామానికి అవకాశం కల్పించాలని రామ సాయం అరవింద రెడ్డి న్యాయవాది డిమాండ్ చేశారు. తిరుమలాయపాలెం మండలం ఖమ్మం కి దగ్గర్లో 30 నుండి 45 కిలోమీటర్ల దూరముగా ఉన్నందున పరిపాలన సౌలభ్యం దూరం



ఉండటం. ప్రజలకు ఆర్థిక భారం ఎక్కువ పడటం వలన బచ్చోడు గ్రామాన్ని మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తే ఆర్థికంగా కూడా ఆదుకునే పరిస్థితి ఉంటుందని. సుబ్లేడు మరిపెడకు మున్సిపాలిటీకి మూడు కిలోమీటర్ల దూరంలోనే మారుమూలకుం ఉండటం వలన ప్రజలు ఆ గ్రామం వెళ్లడానికి ఎన్నో అవస్థలు పడాల్సిన అవసరం ఏర్పడుతుందని అలాంటి గ్రామాన్ని మండలం కేంద్రంగా ఏర్పాటు చేస్తే ప్రజలకు ఇబ్బందుల గురి చేసిన వారు అవుతారని అర్విందర్ రెడ్డి అన్నారు. ఇప్పటికైనా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు ఆలోచించి గుండెకాయగా ఉన్న బచ్చోడు గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. బచ్చోడు గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తే జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ స్వర్గీయ రామ సాయం భువన సుందర్ రెడ్డి గారి జ్ఞాపకార్థంగా ఉంటుందని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు.సుబ్లేడు వద్దు బచ్చోడే మండలం కావాలని ఎన్నో పోరాటాలకి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఎందరో అమరులు త్యాగం ఉన్నదని అలాంటి బచ్చోడు గ్రామానికి మండల కేంద్రంగా ఇస్తే వారి జ్ఞాపకార్థంగా భూములను ఇవ్వడానికి రైతులు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మాజీ ఎంపీపీ మట్టే గురువయ్య. పల్లె మల్లయ్య. తిమ్మిడి హనుమంతరావు. జక్కుల యాదగిరి. గొర్రెపాటి రమేష్. మాజీ ఎంపీటీసీ సభ్యులు సకినాల వెంకన్న. ఆ మంచి దయాకర్. వేములపల్లి మల్లికార్జున్. గొర్రెపాటి దర్గయ్య. గైగోల్లపల్లి సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి.. లాల్ సింగ్ తండ సర్పంచ్ వెంకన్న. చందెతాండ సర్పంచ్ ఉపేందర్. గొర్రె పాటి వీరస్వామి. చింతల యాదగిరి. బింగి రమేష్. తాటికొండ అనంత చారి. నందిపాటి మల్లికార్జున్. గొర్రెపాటి ఎల్లేష్. గుండమల ఉపేందర్. తాటికొండ ధర్మచారి. తిమ్మిడి రఘు బాబు. బాలు. దేవి సింగ్. అంగిరేకుల రమణ. సకినాల యాద గిరి. దారమళ్ళ కృష్ణ. గొర్రెపాటి లింగయ్య. గొర్రెపాటి శ్రీరామ్ తిమ్మిడి హనుమంతరావు బచ్చోడు సాధన కమిటీ పాల్గొన్నారు.

# ట్రైనీ డాక్టర్ పై అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

**- మహిళలను రక్షించడంలో విఫలమైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు - ఆర్జీకర వైద్య కళాశాల ప్రిన్సిపాల్ పై పూర్తి విచారణ జరిపించాలి - వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ - పర్వతగిరి మండల్ ప్రధాన కార్యదర్శి ఎద్దు రాహుల్**

**తొలి అక్షరం/పర్వతగిరి,ఆగస్టు27:** పర్వతగిరి మండలంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కోల్ కత్తా డాక్టర్ పై జరిగిన హత్యాచారం చేసిన నిందితులని తక్షణమే ఉరితీయాలని డిమాండ్ చేస్తూ వి వాంట్ జస్టిస్ అనే నినాదాలతో విద్యార్థులతో, కళాశాల నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు 200 మంది విద్యార్థులతో ర్యాలీ తీయడం జరిగింది. ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ పాల్గొన్నారు అనంతరం ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ మాట్లాడుతూ. గత వారం ఆగస్టు 9వ తేదీన కోల్కత్తాలోని అత్యాచార ఘటన యావత్ దేశాన్ని షాక్కి గురిచేసింది అన్నారు,ఆర్జీ కర్ మెడికల్ కాలేజ్,ఆస్పత్రిలో ట్రైనీ పీజీ డాక్టర్గా విధులు నిర్వహిస్తున్న 31 ఏళ్ల యువతిపై అత్యంత దారుణంగా అత్యాచారం, చేసి హత్య చేశారన్నారు, నైట్ డ్యూటీలో ఉన్న వైద్యురాలి మృతదేహం శుక్రవారం తెల్లవారుజామున కాలేజ్ సెమినార్ హాలులో కనిపించిందన్నారు,ఈ మృత దేహన్ని పోస్టుమార్టం చేసి చూస్తే నివేదికలో ఆమె పెదవులు, గొంతు, ముఖంపై గాయాలు ఉండటమే కాకుండా ఆమె కళ్లు, నోరు, ప్రైవేట్ భాగాల నుంచి






రక్తస్రావం అయినట్లు నివేదికలో తేలిందన్నిరు,ఇదే కాకుండా ఆమె శరీరంలో 150 మిల్లిగ్రాముల వీర్యం గణనీయమైన స్థాయిలో కనిపించినట్లు పోస్టుమార్టం నివేదిక తెలిసిందన్నారు, ఈ విషయాన్ని బాధితురాలి తల్లిదండ్రులు హైకోర్టులో వెల్లడించడం జరిగింది, కావున ఇది ముమ్మాటికి సామూహిక అత్యాచారామని అన్నారు,ఈ కేసులో బెంగాల్ ప్రభుత్వం, కోల్కతా పోలీసులు నిర్లక్షం చేశారు, కావున సిబిఐ కి అప్ప జెప్పి వైద్యురాలు కుటుంబంకు న్యాయం చేసి,దోషిలను పట్టుకోని కఠినంగా శిక్షించాలి. ఈ సంఘటపై సమగ్ర విచారణ జరిపి, దోషులను కఠినంగా శిక్షించాలని అన్నారు.అదేవిధంగా ఎస్ఎఫ్ఐ పర్వతగిరి మండల కార్యదర్శి ఎద్దు రాహుల్ మాట్లాడుతూలి ఆర్.జి. కర్ మెడికల్ కాలేజీ/ హాస్పటల్లో అగంతకులు నైట్ డ్యూటీలో ఉన్న ఒక మహిళా వైద్యురాలిని అత్యాచారం చేసి, హత్య గావించారు. ఈ సంఘటనలో కేవలం ఒకరో, ఇద్దరో వ్యక్తుల ప్రమేయం కాకుండా ఆ కాలేజీలో ఉన్నత స్థానాల్లో ఉన్న అధికారులు సంఘ వ్యతిరేక శక్తులో కుమ్మకై డ్రగ్స్, సెక్స్ రాకెట్ నిర్వహిస్తున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. అని అన్నారు. నిషేధించిన డ్రగ్స్ వాడుతున్న కాలేజీ యజమాన్యం నిర్లక్ష్యం వల్లే జరిగిందనుకోవచ్చు గతంలో ఇలాంటివి జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఎస్ఎఫ్ఐ పర్వతగిరి మండల గర్ల్స్ కన్వీనర్ శ్రీజ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్న మహిళలకు రక్షణ లేకుండా ఉంది. ప్రజలను కాపాడే డాక్టర్లకు హాస్పిటల్స్ లో సైతం రక్షణ లేకుండా పోతుందిన్నారు. ఇదేనా స్వాతంత్రం అని ప్రశ్నించారు. ఇలా అయితే పోలీసులకు, లాయర్లకు, ప్రభుత్వ ఆఫీసర్లకు, విధుల్లో ఉండగా రక్షణ కల్పిస్తారు. అదేవిధంగా డాక్టర్లకు సైతం ప్రభుత్వం రక్షణ కల్పించా లన్నారు. పైశాచిక దాడిలో ప్రాణాలు కోల్పోయిన విద్యార్థిని మౌనిత కుటుంబానికి న్యాయం చెయ్యాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పర్వతగిరి మండల కమిటీ రమ్య శ్రీ,అద్విక, దీక్ష, నాయకులు ఉల్లెంగుల సిద్దు,దామసాని సంతోష్ కుమార్, రమాసాని సుమంత్,రాచా ప్రదీప్,ముదురుకోళ్ల అభి, వేల్పుల చరణ్, మండల రాజు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాల నూతన భవన సమస్యలు పరిష్కరించాలి

**- మండల కేంద్రంలోని బస్టాండ్ లో సీసీ రోడ్లు, కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలి - ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్కి వినతిపత్రం అందజేత - ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కో- కన్వీనర్ గంధసిరి జ్యోతిబసు**

**తొలి అక్షరం/కురవి,ఆగస్టు27:** ఎస్ఎఫ్ఐ కురవి మండల కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా గంధసిరి జ్యోతిబసు మాట్లాడుతూ.. మండల కేంద్రంలోని గత



ప్రభుత్వాహయంలో ఆశ్రమ పాఠశాల నూతన భవనం ఏర్పాటు చేశారు కానీ హాస్టల్ కు సంబంధించింది కరెంటు, మరుగుదొడ్లు, నీటి సదుపాయం ,బ్లాక్ బోర్డులు ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యం వహించారు . ఇప్పుదు నూతన భవనం మందు బాబులకు అడ్డగా మారింది. కావున ఈ ప్రజా ప్రభుత్వమైనా స్పందించి తక్షణమే ఆశ్రమ పాఠశాలలో నూతన భవన సమస్యలు పరిష్కరించి ఓపెన్ చేయాలని డిమాండ్ చేశారు. మరియు మండల కేంద్రంలోని బస్టాండులో సిసి రోడ్లు నిర్మించాలని మరియు అదే విధంగా విద్యార్థులకు, సామాన్య ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు వాటర్, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు కొలిపాక వీరేందర్ నాయకులు గణేష్,మహేందర్, సునీల్, ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు..

## పిండిప్రోలు గ్రామంలో ఎస్సై కూచిపూడి జగదీష్ ఆధ్వర్యంలో పేకాట రాయుళ్ల పట్టివేత

**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఆగస్టు27:** తిరుమలాయ పాలెం ఎస్సై జగదీష్ తన సిబ్బందితో నమ్మకమైన సమాచారం మేరకు పిండిప్రోలు గ్రామం నందు ఎస్సీ కాలనీలో పేకాట ఆడుతున్నారనే సమాచారంతో పేకాట స్థావరంపై దాడి చేసి పేకాట ఆడుతున్న కత్తుల రాంబాబు, రాయిండ్ల రాములు, బాషిపొంగు శేఖర్ అను ముగ్గురిని పట్టుకొని రూ.3200 నగదు, 3 సెల్ ఫోన్లు స్వాధీనపరచుకొని ముగ్గురుని అదుపులో తీసుకొని వారిపై కేసు నమోదు చేయడమైనది.

## చిన్ననాగరంలో వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే



**తొలి అక్షరం/ఇనుగుర్తి,ఆగస్టు27:** మండలంలోని చిన్ననాగారం లో బండారు శ్రీనివాస్ గౌడ్ ఏర్పాటుచేసిన రేణుక ఎల్లమ్మ వాటర్ ప్లాంట్ ను ఎమ్మెల్యే మురళి నాయక్ మంగళవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ....వాటర్ ప్లాంట్ శు ద్ధిచేసిన మంచినీటిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బైరు అశోక్ గౌడ్,తమ్మడపల్లి కుమార్, తుమ్మనపల్లి సతీష్ చారి, చిన్నాల కట్టయ్య,మునిగంటి రాజు చారి,బండారు జంపయ్య గౌడ్,చెడుపాక శేఖర్,యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శిగా కురిమిళ్ల రమేష్ చారి

**- నియామక పత్రాన్ని అందజేసిన డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్**



**తొలి అక్షరం/నర్సంపేట,ఆగస్టు27:** బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ నర్సంపేట పట్టణానికి చెందిన కురిమిళ్ల రమేష్ చారిని జిల్లా కార్యదర్శిగా నియమి స్తున్నట్లు నియామక పత్రాన్ని డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ అందజేశారు. కురిమిళ్ల రమేష్ చారి మాట్లాడుతూ ఈ నా నియామ కానికి సహకరించిన రాష్ట్ర,జిల్లా, నియోజకవర్గ నాయకులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

## గుడుంబా స్థావరాలపై పోలీసుల మెరుపుదాడులు: ఎస్సై సురేష్

**తొలి అక్షరం/నర్సింహులపేట,ఆగస్టు27:** నర్సింహులపేట గ్రామ శివారు గుట్టల్లో మంగళవారం పోలీసులు దాడులు చేసి గుడుంబా తయారీ చేసే బెల్లం పానకం ధ్వంసం చేశారు. మండలంలోని రూప్ల తండాకు చెందిన గుగులోతు మోహన్ అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 500 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి, 10 లీటర్ల లీటర్ల సారాయి సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై మలోతు సురేష్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎవరైనా అక్రమంగా గుడుంబా తయారీ చేసినట్లయితే వారి పై చర్యలు తీసుకోని, కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గుడుంబాకు అలవాటు పడి ఎంతో మంది కుటుంబాలను చిన్నాబిన్నం చేసుకొని చివరికి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని తెలిపారు. అంతే కాకుండా మీ చుట్టు పక్కల ప్రాంతాల్లో ఎవరైనా గుడుంబా తయారీ చేస్తున్నట్లు తెలిసిన, అమ్మిన వెంటనే పోలీస్ స్టేషన్ కి సమాచారం అందిం చాలని కోరారు. వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతు ందని అన్నారు. ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# 48 గంటల్లో దొంగతనం కేసును చేదించిన పోలీసులు

**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఆగస్టు27:** తిరుమలాయపాలెం మండల కేంద్రంలో గత రోండు రోజుల క్రితం జరిగిన దొంగతనం కేసును పోలీసులు 48 గంటల్లో చేదించారు తిరుమలాయపాలెం గ్రామానికి చెందిన జక్కుల భద్రమ్మ అనే మహిళ ఇంట్లో ఒక్కతే నివాసం ఉంటూ, ఖమ్మంలో ఓ ప్రైవేటు ఆస్పత్రిలో పనిచేస్తూ జీవనం సాగిస్తుంది.ఆదివారం ఆ మహిళ డ్యూటీకి వెళ్ళింది.అది గమనించిన, సమీప బంధువైన మహబూబాద్ జిల్లా డోర్నకల్ మండలం ములకలపల్లి గ్రామానికి చెందిన నెర్సుల నరేశ్ అనే యువకుడు కిటికీ ద్వారా ఇంట్లోకి చొరబడి రెండు జతల పట్టీలు, చెవి దిద్దులు ఎత్తుకెళ్లాడు.బాధితురాలు ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టిన ఎస్సై జగదీశ్ సంఘటన స్థలాన్ని పరిశీలించి లోతైన విచారణ జరిపి ఈ కేసు ను 48 గంటల్లో చెదించారు.కేసు కు సంబంధించిన వివరాలను మంగళవారం స్థానిక పోలిస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. చోరి కి గురి అయిన బంగారం, ఆభరణాలును నిందితుల నుండి రికవరీ చేసినట్లు స్థానిక ఎస్సై కూచిపూడి జగదీష్ వెల్లడించారు దొంగతనం కు పాల్పడిన నిందితుడు నేర్పుల నరేష్ ను విచారణ నిమిత్తం నిందితుని రిమాండ్ కు తరలించారు నిందితుడికి ఇంకేమైనా కేసులో ప్రమేయం ఉందన్న కోణంలో విచారణ జరుపుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కేసును చేదించిన ఎస్ఐ కూచిపూడి జగదీష్, హెడ్ కానిస్టేబుల్ రమాదేవి వీరస్వామి ఎల్ వెంకటేశ్వర్లు కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీలో రిటైర్ అయిన వారికి ఐదు లక్షల చెల్లించాలి



**- కేజీబీవీ యుఆర్ఎస్ స్కూల్ వర్కర్స్‌కు బేసిక్ పే ఫిక్స్ చేయాలి**

**- ఐఎఫ్టియు జిల్లా గౌరవ అధ్యక్షులు ఆవుల అశోక్**

**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఆగస్టు27:** కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్స్, మోడల్ స్కూల్స్ పనిచేస్తున్న నాన్ టీచింగ్ వర్కర్స్ కు బేసిక్ పే నిర్ణయించి అమలు చేయాలని, జీతాలు పెంపుదల చేయాలని, రిటైర్డ్ అయిన ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద ఐదు లక్షల చెల్లించాలని భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్టియు వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఆవుల అశోక్ గెలుపునిచ్చారు మంగళవారం నాడు తిరుమలాయపాలెం కేజీబీవీ లో నాన్ టీచింగ్ వర్కర్స్ జనరల్ బాడీ జరిగింది ఆయన పాల్గొంటూ ప్రసంగిస్తూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు కావడం లేదని పనికి తగ్గ ప్రతిఫలం లేదని చట్టబద్ధ హక్కులు అమలు కావడం లేదని ఆయన అన్నారు. బాలిక విద్యాభివృద్ధికి దోహదపడే కేజీబీవీ లో పనిచేసే సిబ్బందికి కనీస వేతనాలు మెరుగైన పని పరిస్థితులు లేవని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు ప్రభుత్వమే మహిళా ఉద్యోగులతో వెట్టిచాకిరి చేయించుకోవడం ఎంతో దుర్మార్గమన్నారు ఇది లింగ వివక్షకు రూపమేనని ఆయన విమర్శించారు రిటైర్మెంట్ అయిన వారి జీవితాలకి ఎలాంటి భద్రతా భరోసు లేకుండా పోవడం వివక్ష కొనసాగించడమే అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండు కేజీబీవీ సిబ్బంది పట్ల తీవ్ర నిర్లక్ష్యం కొనసాగిస్తున్నారని ఇది సరైనది కాదని వారన్నారు కేజీబీవీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 30న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో వెంకటలక్ష్మి లక్ష్మి రమ సుజాత రామ్ దాస్ తదితరులు పాల్గొన్నారు

# హైడ్రానీ కొనసాగించాలి: ఎన్ ఎచ్ అర్సి ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి పత్రం

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఆగస్టు27:** తెలంగాణ లో హడలెత్తిస్తున్న హైడ్రా వరంగల్ జిల్లాల్లోకూడా కొనసాగిం చాలని,జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సునిల్ కుమార్ చంద్ర గిరి మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయానికి పూర్తి మద్దతు తెలుపుతూ,ఎన్ ఎచ్ ఆర్ సి కమిటీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ రోజు వరంగల్ జిల్లాలో హైడ్రా రావాలని హైడ్రాకు మద్దతుగా,జిల్లా కలెక్టర్ భవనంలో కలెక్టర్ ను కలిసి సంస్థ గురించి వివరించి, వరంగల్ జిల్లా లో జరిగే అవినీతి కబ్జా కుంటల కోరుల మీద చర్యలు తీసుకోవాలని,అక్రమ కట్టడాల నిర్మాణాలపై ఉక్కు పాదం తో చర్యలు తీసుకోవాలని,అలాగే ఇట్టి విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టి కి కూడా తీసుకుని వెళ్లి,వరంగల్ జిల్లా సమస్యలను తీర్చాలని కోరారు. ఈకార్యక్రమం లో ఎన్ ఎచ్ ఆర్సి వరం గల్ జిల్లా ఉపాధ్యక్షులు అశోక్ కుమార్,ఎన్ ఎచ్ సీ నాయకులు పాల్గొన్నారు.





# మూడేళ్ల తర్వాత.. ఇంగ్లండ్ పేసర్‌కు తొలి ఛాన్స్

శ్రీలంకతో రెండో టెస్టుకు ఇంగ్లండ్ బోర్డు తమ తుదిజట్టును ప్రకటించింది. తొలి మ్యాచ్‌లో ఆడిన జట్టులో ఒక మార్పుతో లార్డ్స్‌లో బరిలోకి దిగనున్నట్లు తెలిపింది.పేసర్ మార్క్‌వుడ్ స్థానాన్ని ఓలీ స్టోన్‌తో భర్తీ చేసినట్లు వెల్లడించింది. కాగా 2021లో చివరగా ఇంగ్లండ్ తరపున టెస్టు ఆడిన ఓలీ స్టోన్.. మూడేళ్ల తర్వాత పునరాగమనం చేయనుండటం విశేషం.లంకతో తొలి టెస్టులో మార్క్‌వుడ్ గాయపడిన విషయం తెలిసిందే. మూడో రోజు ఆటలో భాగంగా కండరాల నొప్పితో విలవిల్లాడిన ఈ ఫాస్ట్‌బౌలర్ సిరీస్ మొత్తానికి దూరమయ్యాడు. ఈ క్రమంలో 20 ఏళ్ల పేసర్ జోష్ హల్‌ను అతడి స్థానంలో జట్టుకు ఎంపిక చేసిన ఇంగ్లండ్ బోర్డు.. హల్‌ను బెంచ్‌కే పరిమితం చేసింది. ఓలీ స్టోన్‌కు ప్లేయింగ్ ఎలెవన్‌లో స్థానం కల్పించింది.కాగా రైటార్మ్ పేసర్ అయిన 30 ఏళ్ల ఓలీ స్టోన్.. 2018లో అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టాడు. ఇప్పటి వరకు ఇంగ్లండ్ తరఫున 3 టెస్టుల్లో 10, ఎనిమిది వన్డేల్లో 8 వికెట్లు తీశాడు. ఒకే ఒక్క టీ20 ఆడినా వికెట్ మాత్రం తీయలేకపోయాడు. ఇదిలా ఉంటే.. ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ 2023–25లో భాగంగా సొంతగడ్డపై శ్రీలంకతో మూడు మ్యాచ్‌ల సిరీస్ ఆడుతోంది.ఈ క్రమంలో మాంచెస్టర్‌లోని ఎమిరేట్స్ ఓల్డ్ ట్రఫోర్డ్ మైదానంలో జరిగిన తొలి టెస్టులో ఇంగ్లండ్ ఐదు వికెట్ల తేడాతో గెలిచింది. పర్యాటక లంక నుంచి గట్టి పోటీ ఎదురుకాగా.. ఇంగ్లండ్ వెటరన్ బ్యాటర్ జో రూట్(128 బంతుల్లో 62) పట్టుదలగా నిలబడి జట్టును విజయతీరాలకు చేర్చాడు.ఇరు జట్ల మధ్య లండన్‌లో లార్డ్స్ మైదానంలో ఆగస్టు 29– సెప్టెంబరు 2 వరకు రెండో టెస్టుకు షెడ్యూల్ ఖరారైంది. ఇదిలా ఉంటే.. ఈ సిరీస్‌కు ఇంగ్లండ్ కెప్టెన్ బెన్‌స్టోక్స్ దూరం కాగా.. అతడి స్థానంలో ఓలీ పోప్ సారథ్య బాధ్యతలు నిర్వర్తిస్తున్న విషయం తెలిసిందే. అతడికి డిప్యూటీగా యువ బ్యాటర్ హ్యారీ బ్రూక్‌ను ఎంపిక చేసింది ఇంగ్లండ్ బోర్డు.శ్రీలంకతో లండన్ వేదికగా రెండో టెస్టు ఇంగ్లండ్ తుదిజట్టులారెన్స్, బెన్ డకెట్, ఓలీ పోప్ (కెప్టెన్), జో రూట్, హ్యారీ బ్రూక్, జేమీ స్మిత్ (వికెట్ కీపర్), క్రిస్ వోక్స్, గస్ అట్కిన్సన్, మాథ్యూ పాట్స్, ఓలీ స్టోన్, షోయబ్ బషీర్.

# సర్పంచ్ బరిలో బానోతు శ్రీను

**- గెలుపే లక్ష్యంగా పావులు**

**- గ్యామ తండా సర్పంచ్‌గా పాగా వేసేందుకు ప్లాన్**



**తొలి అక్షరం/నరసింహులపేట,ఆగస్టు27:** త్వరలో జరిగే పోయే గ్రామపంచాయతీ ఎన్నికల్లో నరసింహులపేట మండలం లోని. గ్యామ తండ నూతన గ్రామపంచాయతీ ఏర్పడడంతో ఆ గ్రామపంచాయతీలో సర్పంచ్ బరిలో ఎవరెవరు పోటీలో ఉంటారో గ్యామ తండా గ్రామ ప్రజలు ఎదురుచూస్తున్నారు.పడమటి గూడెం గ్రామం శివారుకు చెందిన గ్యామ తండా మరియు బస్తారం కలిపి నూతన గ్రామపంచాయతీకి ఈ మధ్యనే ప్రభుత్వం ఆమోదం తెలిపింది.సర్పంచ్ పదవికి ఎంతమంది పోటీలో ఉన్నా ,ఆ యువ నాయకుడు వైపే ప్రజలు ఉన్నారని ఆ గ్రామపంచాయతీ తండా వాసులు చర్చించుకుంటున్నారు.గ్యామ తండాకు చెందిన నాయకుడు బానోత్ శ్రీను,సర్పంచ్ బరిలో ఉంటారని వినికిడి.కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యేకు సన్నిహితుడుగా మెదులుకుంటూ,పార్టీలో అనేక కార్యక్రమాలో తండ ప్రజలను ఉత్తేజపరిచే కార్యక్రమాలు నిర్వహిస్తూ ,గతంలో ఎన్ని కష్టాలు వచ్చినా ప్రతిపక్షంలో ఉంటూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ఎంతో కష్టపడ్డాడు.ఆ తండా ప్రజలతో మమేకమై కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న బానోతు శ్రీను నాయక్ గ్యామా తండ సర్పంచిగా కాంగ్రెస్ పార్టీ నుండి టికెట్ ఆశిస్తున్నట్లు సమాచారం. తెలుస్తుంది తండవాసులు కూడా అతని వైపే ఉన్నారని కొంతమంది తండావాసులు అంటున్నారు.



# వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీకృష్ణాష్టమి ఊంజలు సేవ

**- ఆలయ అర్చకులు రామానూజా చార్యులు**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఆగస్టు27:** భూ నీలా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పర్వదిన సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీ కృష్ణుడి కి ఊంజల్ సేవ శ్రీ కృష్ణాష్టోత్తరపూజలు, భక్తులచే శ్రీ లక్ష్మీ అష్టోత్తర విష్ణు సహస్రనామ పారాయణం, కృష్ణాష్ట కం పారాయణము చేయించారు, ఆనంతరం శ్రీ కృష్ణుడు నల్లని వాడు విశ్వంలో ఈ రోజు అయిదు ఆయుధాలు చక్రం తో కాంతివంతంగా శ్రీమహావిష్ణు అవతారం శఖంతో ప్రతిధ్వనిస్తే విశ్వం అంత గంబీరమైన శబ్దంతో గదా స్వరూపుడై కృష్ణ భగవానుడు జన్మ వృతాంతం తెలిపారు, ఊంజల్ సేవలో ఉయ్యాల్ లో శ్రీ స్వామి వారిని ఉయ్యాలా పాటలతో జోల పాటలతో శ్రీకృష్ణ జన్మాష్టమి శుభ వేడుకలు ఘనంగా జరిగాయి, కార్యక్రమం లో ఆలయ చైర్మన్ శ్రీ జగన్మోహన్ రెడ్డి, వెంశెట్టి. శ్రీనివాస్, శ్రీవిద్య, శ్రీఖర్, పద్మ, రంగనాధ్ తదితరులు పాల్గొని తీర్థ ప్రసాదముతో కార్యక్రమం జయప్రదంగా జరిగింది .

# శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఆగస్టు27:** నర్సంపేట రామాలయం వీధి స్వర్ణ భారతి గల్లీ గ్యాంగ్ వారి శ్రీ కృష్ణాష్టమి వేడుకలు మెడిద శ్రీనివాస్ వారి బృందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, తోలుత కొబ్బరికాయలతో శ్రీ కృష్ణుడు విగ్రహం వద్ద పూలమాల నారికేలంతో అర్చకులు నాగరాజు వార్డు సభ్యులు ఇమ్మడి. లక్ష్మి నారాయణ పూర్ణ చందరన్, రాజు తదితరులు పాల్గొని కార్యక్రమం అనంతరం ఆ వార్డు మహిళలు కుటుంబ సభ్యులు వారి వారి చిన్నారుల శ్రీకృష్ణ, రాధ, గోపికల వెన్నె దొంగ లాంటి ఆటాపాట, వేశాధారణ తో చూపారులను అలరించాయి, కార్యక్రమంలో వికాస తరంగిని బాధ్యులు దాస్యం రంగనాధ స్వామి ఉట్టికోట్టినారు, ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ చిన్నారులు భగవంతుడిని మనస్సుపెట్టి పూజించాలని శ్రీకృష్ణ భజన చేయించారు, గోపిక, రాధ వేషాధారణ, కోలాటాలు, ఆటలు పాటలు దాండియా, భక్తి కార్యక్రమాలతో పాటు, సరదాగా ఉట్టి కొట్టె వేడుకలు ఘనంగా చేశారు.



# సీక్వెల్‌కు ఈగ ఉంటే చాలు

## - నానితో దర్శకుడు రాజమౌళి సరదా కామెంట్



విజువల్ వండర్ అనే పదానికి టాలీవుడ్‌లో అసలైన అర్థం చెప్పిన చిత్రం 'ఈగ'.. పెద్ద హీరోలతోనే కాదు.. చిన్న ఈగతోనూ సినిమా తీసి బాక్సాఫీసు దగ్గర రికార్డులు సృష్టించొచ్చని నిరూపించారు దర్శకుడు రాజమౌళి. తాజాగా ఈ సినిమా సీక్వెల్ గురించి నాని ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. రాజమౌళికి తనకు మధ్య జరిగిన సరదా సంభాషణను పంచుకున్నారు. 'నేను విజయేంద్ర ప్రసాద్ సర్‌ని ఎప్పుడూ 'ఈగ' సీక్వెల్ గురించి అడగలేదు. కానీ, రాజమౌళితో దీని గురించి సరదాగా చర్చించాను. 'ఈగ 2' చేస్తానన్నారు కదా.. ఇది ఎప్పుడు మొదలుపెడదామని అడిగాను. అప్పుడు దానికి ఆయన.. 'మేము ఈగ 2' చేసినా నీతో అవసరం లేదు. ఈగ ఉంటే చాలు. అదే సీక్వెల్‌లో తిరిగి వస్తుంది' అని చెప్పారు. 'ఈగ' సినిమా చేయాలనే ఆలోచన రావడమే చాలా గొప్ప విషయం. రాజమౌళి ధైర్యానికి మెచ్చుకోవాల్సిందే. ఆయనకు దీని సీక్వెల్ గురించి ఆలోచన వచ్చినప్పుడు కచ్చితంగా ఆ పనులు ప్రారంభిస్తారని నేను అనుకుంటున్నా. అదే జరిగితే మరో అద్భుతమైన చిత్రంతో ప్రపంచాన్ని ఆకర్షిస్తారు' అంటూ దర్శకధీరుడిపై ప్రశంసలు కురిపించారు. నాని, సమంత ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన 'ఈగ' బాక్సాఫీసు వద్ద ఘన విజయం అందుకుంది. సుదీప్ విలనిజం ఎంతగానో ఆకట్టుకుంది. 2012లో విడుదలైన ఈ సినిమా 2 జాతీయ అవార్డులు, 3 సైమా అవార్డులు, 5 సౌత్ ఫిల్మ్‌ఫేర్ అవార్డులు సాధించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం నాని 'సరిపోదా శనివారం' అంటూ సందడి చేసేందుకు సిద్ధమయ్యారు. వివేక్ ఆత్రేయ కాంబినేషన్‌లో తెరకెక్కిన ఈ చిత్రం ఈ నెల 29న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# బాలీవుడ్ నుంచి శోభితకు ప్రత్యేక సాంగ్ ఆఫర్


## - వెడ్డింగ్ ఫిక్స్‌తో.. అంగీకరిస్తుందా ..అన్న చర్చ



మరో కొద్ది రోజుల్లో బాలీవుడ్ బ్యూటీ, తెలుగు సోయగం శోభిత దూళిపాళ్ల అక్కినేని వారి ఇంట అడుగుపెట్టబోతున్నది.ఇప్పటికే ఎంగేజ్‌మెంట్ పూర్తి చేసుకున్న నాగ చైతన్య, శోభిత జంట మరో రెండు మూడు నెలల్లో డెస్టినేషన్ వెడ్డింగ్‌తో పెళ్లి పీటలు ఎక్కనున్నారు. ఈ క్రమంలో ప్రస్తుతం తమ సినిమా షూటింగ్‌లను కానిచ్చేస్తున్నారు. నాగ చైతన్య తండేల్ సినిమా షూటింగ్ బిజీలో ఉండగా శోభిత సితార అనే ఓ హిందీ చిత్రంలో నటిస్తోంది. అయితే తాజాగా శోభితకు బాలీవుడ్ ప్రోడక్షన్ హౌజ్ నుంచి ఓ బంఫరాఫర్ వచ్చినట్లు తెలుస్తోంది. షారుఖ్‌ఖాన్, రణ్ వీర్ సింగ్ వంటి అగ్ర హీరోలు నటిస్తున్న డాన్3 సినిమాలో ఓ ప్రత్యేక పాట కోసం మూవీ మేకర్స్ శోభితను సంప్రదించినట్లు బాలీవుడ్ కోడై కూస్తోంది ఈ విషయమై ఇప్పటికే ఆమెతో చర్చలు కూడా ముగిసినట్లు తెలుస్తోంది. అయితే శోభిత ఇప్పటి వరకు తన సినీ కెరీర్‌లో ఒక్క ఐటెం సాంగ్ కూడా చేయలేదు. ఈమధ్యే నాగ చైతన్యతో పెళ్లికి సిద్ధమైన శోభిత మరి ఈ ఐటం సాంగ్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందా, ఇస్తుందా అనే విషయం తెలియాల్సి ఉంది. మరి కోద్ది రోజుల్లో అధికార ప్రకటన వచ్చే అవకాశం ఉంది. ఇదిలాఉండగా గతంలో నాగ చైతన్య, సమంత పెళ్లి తరువాత అక్కినేని ఫ్యామిలీ ఆమె కెరీర్ విషయంలో ఫుల్ ఫ్రీడమ్ ఇవ్వగా నాగ చైతన్య సమంతను బాగా ప్రోత్సహించాడు. ఆ క్రమంలో సమంత ఒకటి రెండు బోల్డ్ రోల్స్ చేసింది. దీంతో అవే వారి మధ్య విభేదాలకు కారణమనే ప్రచారం కూడా నడిచింది. ముఖ్యంగా ఫ్యామిలీ మ్యాన్ వెబ్ సిరీస్ వారి విడాకులకు ప్రధాన కారణమన్న వార్తలు కూడా అప్పట్లో బాగా హల్‌చల్ చేశాయి. అదే నిజమన్నట్లుగా చైతన్యతో కలిసి విడాకుల ప్రకటన జరిగిన నెలలోపే పుష్ప సినిమాలో సమంత గాటు ఐటెం సాంగ్ కూడా చేసింది.అదంతా ఇప్పుడు గతం అనుకుంటే కొద్దిరోజుల క్రితమే నాగచైతన్య ,శోభిత ల ఎంగేజ్మెంట్ జరగగా రాజస్థాన్‌లో డెస్టినేషన్ వెడ్డింగ్ కు ప్లానింగ్ జరుగుతున్నట్లుగా సమాచారం. మరి ఈ పెళ్లయ్యాక అక్కినేని ఫ్యామిలీ సమంతకు ఇచ్చినట్టుగానే శోభిత సినిమాల్లో నటించడానికి ఒప్పుకుంటారా అనేది వంద డాలర్ల ప్రశ్నలా ఉంది. ఎదయితే సమంత చైతన్య విడాకుల విషయంలో ప్రముఖంగా వినిపించిన బోల్డ్ రోల్స్‌ను శోభితా తన కెరీర్ ముందు నుంచి పోషిస్తూ మంచి పేరు తెచ్చుకుంది. మరి ఇప్పుడు దర్శకుడు ఫరాన్ అక్తర్ డాన్ 3 సినిమాలో ఐటం సాంగ్ ఆఫర్ ఇచ్చారని తెలుస్తోంది. మరీ ఈ ఛాన్స్ ను శోభితా ఉపయోగించుకుంటుందా.. శోభితకు ఫ్యామిలీ నుంచి సపోర్ట్ లభిస్తుందా అనే ఆసక్తికరమైన చర్చ సోషల్ మీడియాలో తెగ నడుస్తోంది.

# నా జర్నీ ఇప్పుడే మొదలయ్యింది

## - మిస్టర్ బచ్చన్ బ్యూటీ భాగ్యశ్రీ భోర్సే




కొన్ని రోజులుగా నెట్టింట మార్మోగుతున్న పేరు భాగ్య శ్రీ బోర్సే .ఇటీవలే మాస్ రవితేజ-హరీష్ శంకర్‌కాంబినేషన్‌లో వచ్చిన 'మిస్టర్ బచ్చన్' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది. సినిమా విడుదల కాకముందే ఏదో ఒక స్టిల్‌తో నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం ఊహించని డిజాస్టర్ టాక్ తెచ్చుకుంది. సినిమా హిట్టా.. ఫట్టా అనేది పక్కన పెడితే.. తెలుగులో ఇది మొదటి సినిమా కాబట్టి నటిగా తన ఫీలింగ్‌ను అందరితో షేర్ చేసింది. మీ అమ్మాయిపై మీరంతా చూపిస్తున్న ప్రేమ ఊహించలేనిది. నా ప్రయాణం కేవలం ఇప్పుడే మొదలైంది. నా నెక్ట్స్ చాప్టర్‌ను మీతో పంచుకునేందుకు వేచి ఉండలేకపోతున్నా.. అంటూ సోషల్ మీడియాలో రాసుకొచ్చింది భాగ్య శ్రీ బోర్సే.మొత్తానికి భాగ్య శ్రీ బోర్సే సక్సెస్‌ఫుల్‌గా జర్నీ సాగించాలంటే హిట్టు, ఫ్లాపులను ఒకేలా స్వీకరించాలంటూ చెప్పకనే చెబుతోంది. ఈ భామ ప్రస్తుతం విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి డైరెక్ట్ చేస్తున్న వీడీ 12 చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తోంది. దుల్కర్ సల్మాన్ నటిస్తోన్న చిత్రంలో కూడా ఫీ మేల్ లీడ్ రోల్‌లో కనిపించబోతున్నట్టు వార్తలు వస్తుండగా.. వీటిపై క్లారిటీ రావాల్సి ఉంది.

# బెంగాల్లోనూ కాస్ట్ కౌచింగ్

## - దర్యాప్తు చేపట్టాలన్న బెంగాలీ నటి రితాభరీ చక్రవర్తి



మలయాళ చిత్ర పరిశ్రమలో మహిళల స్థితిగతులపై జస్టిస్ హేమ కమిటీ నివేదిక సంచలనం సృష్టిస్తోంది. దాంతో పలువురు నటీమణులు తాము ఎదుర్కొన్న వేధింపుల గురించి బహిరంగంగా వెల్లడిస్తున్నారు. ఈ తరుణంలో పశ్చిమ బెంగాల్‌కు చెందిన చిత్ర పరిశ్రమలో లైంగిక వేధింపులపై దర్యాప్తు చేపట్టాలని ముఖ్యమంత్రి మమతా బెనర్జీని నటి రితాభరీ చక్రవర్తి కోరారు. ఈ మేరకు ఫేస్‌బుక్‌లో సుదీర్ఘ పోస్టు పెట్టారు. ఇక్కడ కూడా జస్టిస్ హేమా కమిటీ వంటి దానిని ఏర్పాటు చేసే దిశగా కృషి చేయాలని అభ్యర్థించారు. రితాభరీ.. బెంగాలీ చిత్ర పరిశ్రమకు చెందిన ప్రముఖ నటి. లైంగిక వేధింపుల కేసుల్లో కఠిన చర్యలు తీసుకోవాలని తన పోస్టులో పేర్కొన్న ఆమె.. దీదీని ట్యాగ్ చేశారు. తనతో పాటు తనతోటి వారికి కొందరు నటులు, దర్శకనిర్మాతల చేతిలో భయానక అనుభవాలు ఎదురయ్యాయని తెలిపారు. అయితే ఆమె ఎవరి పేరును ప్రస్తావించలేదు. ఇలా వేధింపులకు పాల్పడిన ఆ వ్యక్తులు.. బెంగాల్ హత్యాచార ఘటనకు వ్యతిరేకంగా జరుగుతోన్న నిరసనల్లో ఎలాంటి సిగ్గులేకుండా పాల్గొనడం ఆశ్చర్యపరిచిందన్నారు. మలయాళ చిత్ర పరిశ్రమలో మహిళల స్థితిగతులపై జస్టిస్ హేమ కమిటీ కొన్నేళ్లపాటు శ్రమించి ఒక నివేదిక రూపొందించింది. ఇందులో ఎన్నో షాకింగ్ విషయాలు వెలుగుచూశాయి. ఆ సినీ పరిశ్రమలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, వర్కింగ్ కండిషన్లు, రెమ్యూనరేషన్, సాంకేతిక రంగంలో మహిళల భాగస్వామ్యం తదితర అంశాలను అధ్యయనం చేసిన కమిటీ.. కాస్టింగ్ కౌచ్ మొదలు వివక్ష వరకు మాలీవుడ్‌లో మహిళలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంది. హేమ కమిటీ రూపొందించిన నివేదిక అంతటా చర్చకు దారితీసింది.

# ఓటీటీలో హెబ్బా పటేల్ హనీమూన్ ఎక్స్‌ప్రెస్ సందడి

కుమారి 21ఎఫ్ ఫేం హెబ్బా పటేల్, చైతన్యరావు కాంబినేషన్‌లో తెరకెక్కిన మూవీ హనీమూన్ ఎక్స్‌ప్రెస్ . బాల రాజశేఖరుని రైటర్ కమ్ డైరెక్టర్‌గా వ్యవహరించాడు. జూన్ 21న థియేటర్లలో విడుదలైన ఈ చిత్రానికి మిక్స్‌డ్ రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రం రెండు నెలల తర్వాత ఓటీటీ మూవీ లవర్స్ కోసం డిజిటల్ ప్లాట్‌ఫాంలోకి (ఆగస్టు 27న)ఎంట్రీ ఇచ్చింది.హనీమూన్ ఎక్స్‌ప్రెస్ పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతోంది. ప్రేమ, పెండ్లి, విడాకుల కాన్సెప్ట్‌తో యూత్‌ను ఆకట్టుకునేలా ఇంప్రెసివ్‌గా సాగుతూ ఓటీటీ లవర్స్ నుంచి మంచి మార్కులు కొట్టేస్తూ.. ట్రెండింగ్‌లో నిలుస్తోంది. మీరు ఈ సినిమాను థియేటర్‌లో మిస్సయ్యారా..? అయితే ఇంకేంటి ఓటీటీలో ఓ లుక్కేయండి మరి.ఎన్ఆర్ఐ ఎంటర్‌టైన్‌మెంట్స్ (యూఎస్ఏ) సమర్పణలో న్యూ రీల్ ఇండియా ఎంటర్టైన్మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్‌పై తెరకెక్కించిన ఈ చిత్రంలో తనికెళ్ల భరణి, సుహాసిని ముఖ్య పాత్రలు పోషించారు. అరవింద్ కృష్ణ, అలీ, సురేఖ వాణి, రవి వర్మ ఇతర కీలక పాత్రలు పోషించారు. కళ్యాణిమాలిక్ సంగీతం అందించారు.




# AMMAకు మోహన్ లాల్ టీం రాజీనామా..!



మాలీవుడ్ సీనియర్ యాక్టర్ సిద్ధిఖీ తనను ట్రాప్ చేసి రేప్ చేశాడంటూ మలయాళ నటి రేవతి సంపత్ చేసిన వ్యాఖ్యలు ఇండస్ట్రీ సర్కిల్‌లో దుమారం రేపుతున్నాయి. ఈ నేపథ్యంలో మలయాళ మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ కు జనరల్ సెక్రటరీగా కొనసాగుతున్న సిద్ధిఖీ తన పదవికి రాజీనామా కూడా చేసిన..లేఖను ప్రెసిడెంట్ మోహన్ లాల్‌కు అందజేశాడు.తనపై వచ్చిన ఆరోపణల కారణంగానే తాను ఈ పదవి నుంచి వైదొలుగుతున్నానని చెప్పాడు. తాజాగా ఈ వ్యవహారంలో ప్రెసిడెంట్ మోహన్‌లాల్‌తోపాటు ఎగ్జిక్యూటివ్ కమిటీనీ రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. కమిటీ సభ్యుల్లో కొందరిపై వస్తోన్న ఆరోపణల నేపథ్యంలో నైతిక బాధ్యత వహిస్తూ AMMA ఎగ్జిక్యూటివ్ కమిటీని రద్దు చేయాలని నిర్ణయించాం.మరో రెండు నెలల్లో ఎన్నికలు నిర్వహించిన అనంతరం కొత్త కమిటీ ఏర్పాటవుతుందని అసోసియేషన్ ఓ ప్రకటనలో తెలిపింది. కొత్త నాయకత్వంలో అసోసియేషన్ పునరుద్ధరణ, బలపడుతుంది. మా తప్పిదాలను గుర్తించిన ప్రతీ ఒక్కరికి తాము ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు పేర్కొంది. ప్రస్తుత ఎగ్జిక్యూటివ్ కమిటీలో జగదీష్, సూరజ్ వెంజరమూడు, టొవినో థామస్ లాంటి పాపులర్ యాక్టర్లున్నారు.రేవతి సంపత్ చేసిన వ్యాఖ్యలపై సిద్ధిఖీ ఇప్పటికే కేరళ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. రేవతి సంపత్ తనపై తప్పుడు ఆరోపణలను చేస్తుందని.. కావాలని తన పరువు, మర్యాదలకు భంగం కలిగిస్తుందని.. ఆమె కుట్రలపై వెంటనే చర్యలు తీసుకోవాలని కేరళ డీజీపీకి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు.**జస్టిస్ హేమ కమిటీ నివేదిక :** మలయాళ చిత్ర పరిశ్రమలో మహిళలకు వేధింపులు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో.. ఆ అంశాన్ని స్టడీ చేసేందుకు కేరళ సర్కారు హేమా కమిషన్‌ను ఏర్పాటు చేసింది. రిటైర్డ్ హైకోర్టు జడ్జి కే హేమా ఆ కమిషన్‌కు నాయకత్వం వహించారు. నటి శారదతోపాటు మాజీ సివిల్ సర్వీస్ అఫిషియల్ కేబీ వాత్సల కుమారి ఆ కమిషన్‌లో సభ్యులుగా ఉన్నారు. ఆ కమిషన్ ఇటీవలే తన నివేదికను సీఎం విజయన్‌కు సమర్పించింది.మలయాళ చిత్రం పరిశ్రమలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై జస్టిస్ హేమ కమిటీ నివేదిక సంచలన విషయాలను వెల్లడించింది. ఇండస్ట్రీలో మహిళా ప్రొఫెషనల్స్ లైంగిక వేధింపులు, దోపిడీకి గురవుతున్నారని .. అమానవీయ ప్రవర్తనకు బాధితులుగా ఉన్నారని తెలిపింది.ఇండస్ట్రీని కొంత మందితో కూడిన ఒక 'క్రిమినల్ గ్యాంగ్' నియంత్రిస్తున్నదని పేర్కొన్న కమిటీ.. లొంగని మహిళలను ఇండస్ట్రీ నుంచి బయటకు పంపేస్తారని వెల్లడించింది. కొంత మంది ప్రొడ్యూసర్లు, డైరెక్టర్లు, నటులు, ప్రొడక్షన్ కంట్రోలర్స్ మధ్య ఒప్పందం ఉన్నదని కమిటీ నివేదిక ఆరోపించింది. 2017లో ఓ నటిపై దాడి కేసు తర్వాత ప్రభుత్వం ఈ కమిటీని ఏర్పాటు చేసింది.

# చిత్రపరిశ్రమలో లైంగిక వేధింపులు

## - మీడియా అతిగా చేస్తోందని మండిపడ్డ సురేశ్ గోపి

నటులు, దర్శకుల నుంచి మలయాళ చిత్ర పరిశ్రమలోని మహిళలు లైంగిక వేధింపులు ఎదుర్కొన్నారని హేమ కమిటీ నివేదిక ఇచ్చిన నేపథ్యంలో వస్తున్న ఆరోపణలపై కేంద్రమంత్రి సురేశ్ గోపీ స్పందించారు. ఈ అంశంపై మీడియా చేస్తున్న ప్రచారంపైనా ఆయన మండిపడ్డారు. చిత్ర పరిశ్రమపై ప్రజల అభిప్రాయాన్ని తప్పుదోవ పట్టించేలా ప్రవర్తిస్తోందంటూ మీడియా తీరుపై మండిపడ్డారు. చిత్రసీమలో వస్తున్న లైంగిక ఆరోపణలు గురించి మీడియా చేస్తున్న ప్రచారం ప్రజల అభిప్రాయాన్ని తప్పుదోవ పట్టిస్తోంది. ఈ ఆరోపణలే మీడియాకు ఆహారం పెడుతున్నాయి. మీరు డబ్బు సంపాదించేందుకు వీటిని ఉపయోగించుకుంటున్నారని అర్థమవుతోంది. అయితే.. వాస్తవాలు ఏంటో తెలియకుండా ప్రజలను తప్పుదోవ పట్టించడం సరికాదని సురేశ్ గోపీ మీడియా అడిగిన ప్రశ్నకు ఈ విధంగా స్పందించారు. మీ స్వలాభాల కోసం అలజడి సృష్టించేందుకు ప్రయత్నించడమే కాకుండా.. వారి అభిప్రాయాలను తప్పుదోవ పట్టిస్తున్నారు. మీరు న్యాయస్థానం కంటే గొప్పకాదు. ఈ సమస్య కోర్టు పరిధిలో ఉంది. నిజానిజాలు తెలుస్తాయి. అంతవరకు వేచి ఉండండి. న్యాయస్థానాన్ని ఓ నిర్ణయం తీసుకోనివ్వండని పేర్కొన్నారు. కాగా.. 2017లో నటిపై దాడి జరిగిందంటూ కేసు నమోదైంది. దీనిపై సమగ్ర నివేదిక కోసం కేరళ ప్రభుత్వం జస్టిస్ హేమ కమిటీని ఏర్పాటు చేసింది. మలయాళ చిత్రసీమలో మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందికర పరిస్థితులపై కమిటీ ఇచ్చిన నివేదికపై తీవ్ర చర్చ నడుస్తోంది. ఈ క్రమంలోనే మలయాళీ మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ సిద్ధిఖీ నుంచి ఇబ్బందికరమైన పరిస్థితులు ఎదుర్కొన్నానంటూ నటి రేవతి సంపత్ ఆరోపించిన సంగతి తెలిసిందే. ప్రముఖ దర్శకుడు, కేరళ స్టేట్ చలచిత్ర అకాడమీ అధ్యక్షుడు రంజిత్ బాలకృష్ణన్ తనతో అసభ్యకరంగా ప్రవర్తించారని బెంగాలీ నటి శ్రీలేఖ కూడా ఆరోపించడం సంచలనం రేపుతోంది. దీనిపై మీడియాలో వస్తున్న కథనాలపై తాజాగా స్పందించిన కేంద్రమంత్రి సురేశ్ గోపీ ఈ వ్యాఖ్యలు చేశారు.

